పరకాల ఆర్టీసీ బస్ డిపోలో ఘనంగా
మహిళా దినోత్సవ వేడుకలు




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను
కలిసిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 69 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 09 రూ - 03/- ఆదివారం 09 మార్చి 2025



- ఆడబిడ్డల ఆశీర్వాదంతో ఇందిరమ్మ పాలన వచ్చింది
- అన్నగా మాటిస్తున్నా.. కోటీశ్వరులను చేస్తా
- అన్ని రంగాల్లో మహిళలు సాధికారత సాధించేలా పనులు అప్పగింత
- మహిళా శక్తి సభలో సిఎం రేవంత్ రెడ్డి

## మహిళాశక్తితో రాష్ట్రానికి
# చంద్రగ్రహణం వీడింది

**హైదరాబాద్,మార్చి 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆడబి డ్డల ఆశీర్వాదంతో తెలంగాణలో చంద్ర గ్రహణం తొలగిపోయిందని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సికిం ద్రాబాద్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి సభలో సీఎం ప్రసంగించారు. 'ఏ మార్పు కావాలని ఆడబిడ్డలు ఆశీర్వదించారో ఆ మార్పు ఇప్పుడు పరేడ్ గ్రౌండ్‌లో కనిపిస్తోందని అన్నారు.. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తేనే రాష్ట్రం 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ అవుతుందని కేబినెట్ మీటింగ్‌లో నిర్ణయించాం. ఆడ బిడ్డలు తలచుకుంటే వన్ ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ సాధన పెద్ద కష్టం కాదని అన్నారు.. 65 లక్షల మంది స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్నారు. పాఠశాలల నిర్వహణ, బడి పిల్లలకు కోటి 30లక్షల జతల యూనిఫామ్ కుట్టించే పని మహిళలకే అప్పగించాం అని వివరిం చారు. జిల్లా కేంద్రాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలు కేటాయించాం. సోలార్ విద్యుత్ ఉత్పత్తి మహిళా సంఘాలకు ఇచ్చాం. ఆర్టీసీలో వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులకు యజమానులు అవుతున్నారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం సీతక్క, కొండా సురేఖ వివరాలు 2లో

# రీజినల్ రింగ్‌రోడ్డుకు త్వరలోనే ముందడుగు

- గడ్కరీతో ఇప్పటికే దీనిపై చర్చించాం
- రాష్ట్రంలో 10 జాతీయ రహదారులను పూర్తి చేశాం
- ఆరాంఘర నుంచి శంషాబాద్ వరకు సిగ్నల్ ఫ్రీ రోడ్డు
- త్వరలోనే కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభిస్తారు
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) గురించి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో చర్చిం చామని.. ఫైనాన్స్‌కు సంబంధించిన ట్రైపా ర్టీ అగ్రిమెంట్ జరగాల్సి ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని గడ్కరీకి విజ్ఞప్తి చేశామన్నారు. ఈ మేరకు భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా



సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. 'కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో 10 జాతీయ రహదారులను పూర్తి చేశామన్నారు. పార్లమెంట్ సమావేశాల అనంతరం ఈ 10 జాతీయ రహదారులను ప్రారంభిస్తాం. ప్రారంభోత్సవానికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వస్తారని తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) ఉత్తర భాగంపై గడ్కరీతో చర్చించాం. ఉత్తర భాగం భూ సేకరణకు వివరాలు 2లో




# అఖిల పక్షానికి రెండు పార్టీల డుమ్మా

- రెండు పార్టీలది ఒకటే వైఖరి అని తేలిపోయింది
- కావాలనే హాజరు కాలేందంటున్న కాంగ్రెస్
- రెండు పార్టీల తీరును ఎండగట్టేందుకు మరో అవకాశం

**హైదరాబాద్,8 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాబట్టేందుకు, పార్లమె ంటులో వివిధ అంశాలపై ఉమ్మడిగా పోరాడే ందుకు ఉద్దేశించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభ వన్‌లో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి బీజేపీ, బీఆర్ఎస్ ఎంపీలు దూరంగా ఉండడం రాజకీయ దుమారం రేపుతోంది. ఈ రెండుపార్టీలను ఇరుకున పెట్టేలా సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రయత్నం ఫలించింది. అలాగే ఈ రెండు పార్టీలు ఒక్కటే అని ప్రచారం చేసుకునే అవకాశం వచ్చింది. ఈ రెండు పార్టీల మధ్య



లోపాయకారి అవగాహన ఉందని మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బయటపడిందని ఇప్పటికే కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఇప్పుడు అఖిలపక్షానికి ఎఐఎం హాజరుకాగా, బిజెపి, వివరాలు 2లో

# మహిళలంటే సమాజంలో చిన్నచూపు

- సెకండ్‌గ్రేడ్ వర్కర్స్‌లా ట్రీట్‌మెంట్
- రన్‌ఫర్ యాక్షన్ ప్రారంభించిన మంత్రి సీతక్క



**హైదరాబాద్,మార్చి 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** పురుషులు, మహిళలు అందరికీ సమానత్వం ఉండాలని, మహిళలు అంటే ప్రతి ఒక్కరిలో గౌరవం ఉండాలని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అన్నారు. హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్, పీపుల్స్ ప్లాజాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ నగర పోలీసు ఆధ్వర్యంలో రన్ ఫర్ యాక్షన్ 2కె/ 5కె రన్–2025 కార్యక్రమంను మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. వివరాలు 2లో

# హామీల్లో కోతలు.. రైతులపై వంచన ఒక్కటే రేవంత్‌కు తెలుసు

మహిళలకు రూ. 2500 ఇస్తానని ఇప్పటికీ అతీగతీ లేదు : హరీశ్‌రావు



**హైదరాబాద్,మార్చి 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహిళలను కోటీశ్వ రులను చేస్తామని చెప్పి కోతలు కోసిన రేవంత్ రెడ్డి.. ఏడాదిన్నర పాలనలో మహిళలను చేసింది ఎడతెగని వంచనే అని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో మహిళలు కోటీశ్వరులు కాదు.. అప్పులపాలయ్యే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు మిగిలింది ఎడతెగని వేదనే. మహిళలను కోటీశ్వరులను కాదు, కనీసం లక్షాదికారులుగా చెయ్యని చేతగాని సర్కారు మీది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఏడాదిన్నర పాలనలో మహిళ లకు ఏం చేసారని నేడు వేడుకలు నిర్వహిస్తున్నారు అని సీఎంని ప్రశ్నించారు. ఏటా 20వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇస్తామని ఎన్నికల సమయంలో ఊదరగొట్టారు. చేసింది వివరాలు 2లో



# వరంగల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- ఎస్ఆర్ఎస్‌పి కాలువల పడ్డ కారు
- ప్రమాదంలో తండ్రి, కుమారుడు, కుమార్తె మృతి
- బతికి బయటపడ్డ భార్య

## పరకాల ఆర్టీసీ బస్ డిపోలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**పరకాల, మార్చి 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని, శనివారం పరకాల ఆర్టీసీ డిపోలో మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. అంతకుముందు పరకాల డిపో మేనేజర్ రవి చందర్ ఆధ్వర్యంలో ముందుగా కేక్ కట్ చేయించి, ఆర్టీసీ డిపో ఆవరణలో మహిళా మణులకు ఆటలు, పాటలు, డాన్స్ ప్రోగ్రామ్స్ నిర్వహించారు. విజేతలైన వారికి శాలువాతో సన్మానించి, మెమొంటోలు అందజేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ రవిచందర్ మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో రాణించి, ఆకాశమే హద్దుగా ఎదగాలని ఆకాంక్షించారు.కాకతీయ కాలేజీ సీనియర్ అసిస్టెంట్ పద్మావతి, అసిస్టెంట్ మెకానిక్ ఇంజనీర్ రాజశ్రీ, ట్రాఫిక్ సూపర్వైజర్ కృష్ణకుమారి, డిపో ఉద్యోగులు బాబురావు, వెల్పర్ కమిటీ మెంబర్ నాగలక్ష్మి, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ సభ్యత్వ నమోదు ప్రారంభం






**పరకాల, మార్చి 8 (పిసిడబ్ల్యూ న్యూస్):**పరకాల ప్రెస్ క్లబ్ ఎన్నికల నిర్వహణలో భాగంగా చేపట్టిన సభ్యతల నమోదు కార్యక్రమాన్ని పరకాల డివిజన్ కేంద్రంగా పనిచేస్తున్న జర్నలిస్టులందరూ విజయవంతం చేయాలని పరకాల ప్రెస్ క్లబ్ మాజీ కన్వీనర్ దాసరి రమేష్ కోరారు. శుక్రవారం పరకాల ప్రెస్ క్లబ్ లో సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ కన్వీనర్ దాసరి రమేష్ మాట్లాడుతూ అనివార్య కారణాలతో చాలాకాలం వాయిదా పడితు వస్తున్న పరకాల ప్రెస్ క్లబ్ ఎన్నికలను ఈ ఏడాది మార్చి మా సం లోపు పూర్తి చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. కాబట్టి ఎన్నికల నిర్వహణ కమిటీ సూచించిన నిబంధన ప్రకారం దరఖాస్తు ఫారం కు అక్రిడేషన్ లేదా ఐడి కార్డ్ , మూడు సంవత్సరాల అనుభవంకు సంబంధిత జిరాక్సులను జతచేసి ప్రెస్ క్లబ్లో రసీదు పొందగలరాని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ఆర్. ఎన్ రాములు, చొల్లేటి సునెందర్, కానుగంటి కరుణాకర్, బొజ్జం చొక్కా రావు, భోజ శ్రీనివాస్ రెడ్డి, పాషా, తిరుపతి, బాలరాజు, వేణు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీట్లు తగ్గుతాయన్నది దుష్ప్రచారం

- ఇందులో ప్రాంతీయ పార్టీల కుట్ర ఉంది
- నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్

**నిజామాబాద్,మార్చి 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** డీలిమిటేషన్ వల్ల దక్షిణాదిలో సీట్లు తగ్గుతాయన్నది ఉత్త ప్రచారమని నిజామాబాద్ బిజెపి ధర్మపురి అరవింద్ కొట్టి పారేశారు. ఇది కావాలని చేస్తున్న దుష్ప్రచారం అన్నారు.కేవలం ప్రాంతీయ పార్టీల తప్పుడు ప్రచారమని బీజేపీ నేత, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. శనివారం నిజామాబాద్‌లో ఎంపీ ధర్మపురి అరవింద్ మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తల సమిష్టి కృషితో ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిందని.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ గెలుపు మాదేనని ధీమా వ్యక్తం చేశారు. ఆల్ పార్టీల ఎంపీల సమావేశంలోనూ కాంగ్రెస్ రాజకీయం చేసిందని.. తమకు ప్రోటోకాల్ మేరకు ఆహ్వానం అందలేదని తెలిపారు. మార్చి 8న మహిళా దినోత్సవమని తెలిసి కూడా అదే రోజు సమావేశం ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. ముందస్తు షెడ్యూల్ వల్లే ఆల్ పార్టీ ఎంపీల మీటింగ్‌కు వెళ్లలేదని స్పష్టత ఇచ్చారు. కాంగ్రెస్‌కు దళితులపై ప్రేమ ఉంటే సీఎం కుర్చీ ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. తప్పుడు లెక్కలతో బీసీ రిజర్వేషన్ చట్టం ఎలా చేస్తారని ప్రశ్నించారు. నిజామాబాద్‌లో నవోదయ విద్యాలయం ఏర్పాటుకు మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి అడ్డుపుల్ల వేస్తున్నారని.. నవోదయ నిజామాబాద్ రూరల్‌లో వద్దని.. బోధన్‌లోని నిజాం సుగర్స్ భూమిలో ఏర్పాటు చేయాలనడం సిగ్గు చేటని విమర్శించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేతగాని దద్దమ్మలు అని.. వాళ్ల పని కూడా నేనే చేయాల్సి వస్తోందని ఘాటు విమర్శలు చేశారు. సర్కార్ బీజేపీ ఎమ్మెల్యేలకు నిధులు ఇవ్వడం లేదని మండిపడ్డారు.

## మహిళాశక్తితో రాష్ట్రానికి చంద్రగ్రహణం వీడింది

(మొదటి పేజీ తరువాయి)

పనిచేస్తున్నారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు ఉండాలని సోనియాగాంధీ కృషి చేశారు. ఇందిరను అమ్మ అన్నారు.. ఎన్టీఆర్‌ను అన్నా అన్నారు.. నన్ను రేవంతన్న అంటున్నారు. మీతో పేగుబంధం కలిగిన మీ అన్నగా మాట ఇస్తున్నా.. మిమ్మల్ని కోటీశ్వరుల్ని చేస్తా' అని సీఎం అన్నారు.గత పదేళ్లు రాష్ట్రానికి చంద్రగ్రహణం పట్టిందని.. ఇప్పుడు చంద్రగ్రహణం అంతరించడంతో తెలంగాణలో మహిళలు స్వేచ్ఛగా ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి పరోక్షంగా బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు. తెలంగాణలో ఇందిరమ్మ పాలన రావాలని మహిళలు కోరుకున్నారని.. వారి కోరిక తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలన, కాంగ్రెస్ పాలన మధ్య ఉన్న తేడాను మహిళలు గమనిస్తున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు మహిళలను అన్ని రంగాల్లో విస్మరించిందని.. కేసీఆర్ మొదటి టర్మ్‌లో ఆయన కేబినెట్‌లో ఒక్క మహిళా కూడా లేకపోవడమే ఇందుకు నిదర్శమని విమర్శించారు. రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించి గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. తెలంగాణలో 65 లక్షల మంది మహిళలు స్వయం సహాయ సంఘాల్లో ఉన్నారని.. రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూల్స్ నిర్వహణ వారికే అప్పగించామని తెలిపారు. గవర్నమెంట్ స్కూల్ పిల్లలకు యూనిఫామ్ కుట్టే బాధ్యతను కూడా మహిళా స్వయం సహాయ సంఘాలకే ఇచ్చామని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో ప్రతి మండలంలో మహిళా సంఘాలకు రైస్ మిల్లులు, గోడౌన్లు కట్టించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మహిళా సంఘాలు కార్పొరేట్ కంపెనీలతో పోటీ పడేలా చేస్తామని.. ఇందుకోసం ప్రతి జిల్లాలో ఇందిరా శక్తి భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు. సోలార్ ఉత్పత్తిలో అదానీ, అంబానీలతో మా ఆడబిడ్డలు పోటీపడేలా చేస్తామని పేర్కొన్నారు. ఎండకు పంటలు ఎండిన బీఆర్ఎస్ నేతలు నన్ను తిడుతున్నారు.. ఎక్కడ చిన్నా ప్రమాదం జరిగినా నన్నే దూషిస్తున్నారు.. తనను తిడుతూ బీఆర్ఎస్ నేతలు పైశాచికా నందం పొందుతున్నారని ఫైర్ అయ్యారు. ఈ వేదికపై మంత్రులు సీతక్క, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ తదితరులు పల్గొన్నారు.

## రీజినల్ రింగ్‌రోడ్డుకు త్వరలోనే ముందడుగు

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించి 50 శాతం వ్యయాన్ని కేంద్రం భరిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఫ్లైఓవర్ల కింద భూసేకరణ పూర్తి చేయాలి. అలా చేస్తేనే వాటి కింద రోడ్డు వేయడానికి ఆస్కారం ఉంటుంది. ఆరు ప్రాంతాల్లో భూసేకరణ పూర్తికాక పోవడంతో అంబర్‌పేట ఫ్లైవర్ కింది భాగం పూర్తి కాలేదన్నారు. హైదారాబాద్-పుణే మార్గంలో బీహెచ్ఈఎల్ వద్ద జాతీయ రహదారి 65 లో ఫ్లైవర్ పూర్తి అయ్యింది. ఇక్కడినుంచి సిగ్నల్ ఫ్రీగా వెళ్లొచ్చు. పారిశ్రామిక అవసరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జాతీయ రహదారి 61 (17 కి.మీ), ఎన్‌హెచ్ 65 (22 కి.మీ.) పూర్తి అయ్యింది. జనగాం - దుద్దెడ మార్గంలో భూసేకరణ పూర్తి చేయాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం త్వరగా భూసేకరణ చేసి ఇస్తే.. అంతే త్వరగా రోడ్డు పూర్తి చేస్తాం. ఖమ్మం - విజయవాడ మధ్య వెంకటాయపల్లి నుంచి బ్రాహ్మణపల్లి వరకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని కేంద్రమంత్రి అన్నారు. ఆర్ఆర్ఆర్ అంచనా వ్యయం రూ.18,772 కోట్లు అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.. రూ.300 కోట్లతో ఆరాంఘర్ నుంచి శంషాబాద్ వరకు ఆరు లేన్ల నేషనల్ హైవే పూర్తి చేసామని వెల్లడించారు.. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వెళ్లేవారికి సిగ్నల్ ఫ్రీ రోడ్ అవుతుందన్నారు.. పార్లమెంట్ సమావేశాల తర్వాత నితిన్ గడ్కరీ పనులు ప్రారంభిస్తారని తెలిపారు. కాంగ్రెస్ గురించి తాను మాట్లాడ దాల్చుకోలేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో వాళ్ళ కన్నా మాకు ఎక్కువ బాధ్యత ఉందని స్పష్టం చేశారు. అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని.. వాళ్ళు చెప్పినవి మమ్మల్ని చేయమంటే ఎలా? అని ప్రశ్నించారు. తాము చెప్పినవి చేస్తామని.. 7.50 లక్షల కోట్ల రూపాయల అప్పు ఉన్నది అని అప్పుడు మాట్లాడి ఇప్పుడు మూడున్నర లక్ష కొట్లే ఉన్నాయని అనుకున్నా అని రేవంత్ రెడ్డి అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. 'నిన్న డిల్లీలో రేవంత్ రెడ్డి మాటలను చూస్తే.. ఇచ్చిన హామీల విషయంలో చేతులు ఎత్తేశారు? వాళ్ళు రాజకీయాలు మాట్లాడుతున్నారు? వాళ్ళకి ప్రజలు జవాబు చెబుతారు? తెలంగాణలో, దక్షిణాది లో ఒక్క పార్లమెంట్ సీట్ తగ్గదు.. జనాభా తగ్గిన సీట్లు తగ్గవు? స్టాలిన్, రేవంత్ లవి బోగస్ మాటలు.. తమిళం గురుంచి స్టాలిన్ చేసింది ఏమీ లేదు. ఎవరినైనా హింది నేర్చుకోవాలని ఒత్తిడి చేశామా? మాతృ భాషలోనే అప్పర్ ప్రైమరీ వరకు బోధన ఉండాలని మేము కోరుకుంటున్నామని బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ప్రయోజనాల గురించి కాంగ్రెస్ పార్టీ మాకు చెప్పాల్సిన అవసరం లేదు. కాంగ్రెస్ పార్టీ రాజకీయ స్వలాభం కోసం అనవసర ఆరోపణలు చేస్తోంది. తెలంగాణలో ఓట్లు, జనాభా తగ్గినా.. ఒక్క పార్లమెంట్ సీటు తగ్గదు. తమిళనాడు సీఎం స్టాలిన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసంబద్ధంగా మాట్లాడుతున్నారు. హిందీ భాషను ఎవరిపై బలవంతంగా రుద్దడం లేదు. తప్పుడు ప్రచారాలతో దేశానికి, ప్రజలకు ద్రోహం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి రాక ముందు లిఖితపూర్వకంగా అనేక హామీలు ఇచ్చారు. ఇచ్చిన హామీలకు అతీగతీ లేదు. అధికారంలోకి వచ్చాక కొత్త ప్రాజెక్టులు ముందు వేసుకున్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నారు. కోచ్ ఫ్యాక్టరీ బడ్జెట్ అనుకున్న దానికంటే ఎక్కువ అయ్యింది. కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం వేగంగా జరుగుతోంది. వచ్చే సంవత్సరం నుంచి ఉత్పత్తి ప్రారంభమవుతుంది. కాంగ్రెస్ మంత్రులు వరంగల్ వెళ్లి చూసి రావాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## అఖిల పక్షానికి రెండు పార్టీల డుమ్మా

(మొదటి పేజీ తరువాయి)

బిఆర్ఎస్ పార్టీలు దూరంగా ఉన్నాయి. ముఖ్యంగా మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన, ఆర్ఆర్ఆర్‌కు నిధులు, ఫ్యూచర్ సిటీకి కేంద్రం నుంచి నిధులు రాబట్టేందుకు పార్లమెంటులో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన శనివారం ప్రజాభవన్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రావాలని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కి భట్టి విక్రమార్క స్వయంగా ఫోన్ చేసి ఆహ్వానించారు. బీఆర్ఎస్ రాజ్యసభ్య సభ్యులకు కూడా ఆహ్వానం పంపారు. వీరితోపాటు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్‌ను సైతం ఆహ్వానించారు. ఉదయం ఈ మేరకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఒక నోట్ విడుదల చేశారు. తాము సమావేశానికి రాలేమని, మహిళా దినోత్సవం కార్యక్రమాల్లో బిజీగా ఉన్నామని పేర్కొన్నారు. ముందుగా చెబితే ప్లాన్ చేసుకునేవారమని అన్నారు. బీజేపీ తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. పదేండ్లలో పది లక్షల కోట్ల రూపాయలను తెలంగాణ అభివృద్ధి కోసం ఖర్చు చేసిందని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తామని ప్రకటించారు. మరో వైపు బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు కూడా ఈ సమావేశానికి దూరంగా ఉన్నారు. ప్రస్తుతం కేఆర్ సురేశ్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, పార్థసారథి రెడ్డి, దామోదర్ రావు బీఆర్ఎస్ తరఫున రాజ్యసభ సభ్యులుగా కొనసాగుతున్నారు. వీళ్లు నలుగురు కూడా సమావేశానికి హాజరు కాలేదు. పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయం మేరకే సమావేశానికి దూరంగా ఉన్నట్టు చెబుతున్నారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ నుంచి గెలుపొందిన లోక్ సభ సభ్యులు, రాజ్యసభ ఎంపీలు సమావేశానికి హాజరయ్యారు. వీరితో పాటు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ వచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని, కేంద్ర మంత్రులను పలుమార్లు కలిసి విజ్ఞాపన పత్రాలు సమర్పించారు. ముఖ్యంగా మూసీ నది ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు, ఫ్యూచర్ సిటీతో పాలు ఐటీఐఆర్, ఐఐఎం, బయ్యారం ఉక్కు పరిశ్రమ తదితర అంశాలను ప్రస్తావించారు. వినతి పత్రాలు తీసుకుంటున్న కేంద్ర ప్రభుత్వం నిధుల మంజూరు విషయాన్ని అటకెక్కించింది. దీంతో కేంద్ర మంత్రులు ఇద్దరున్నా నిధులు తేవడం లేదంటూ సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు చేశారు. మెట్రో విస్తరణకు, మూసీ ప్రక్షాళను కిషన్ రెడ్డే అడ్డుపడుతున్నారంటూ ఫైర్ అయ్యారు. మూసీ ప్రక్షాళన చేస్తే మొదటి తట్ట తానే మోస్తానని, తాను అడ్డుపడటం లేదని కిషన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ఆర్ఆర్ఆర్ అలైన్ మెంట్ మార్చుకుంటే బాగుండేదనే అభిప్రాయం వ్యక్తం కూడా చేశారు. మెట్రోకు తాను అడ్డుకాదని క్లారిటీ ఇచ్చారు. సమావేశానికి హాజరైతే ఇటు బీజేపీ, అటు బీఆర్ఎస్ తమ పార్టీ స్టాండ్‌ను కచ్చితంగా చెప్పాల్సి ఉంటుంది. అందుకే ఈ రెండు పార్టీల నేతలు హాజరు కాలేదని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. అయితే ది కాంగ్రెస్ విమర్శలకు పదను పెట్టేలా ఉంటుందని కూడా అంటున్నారు.

## వరగంల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- ఎస్ఆర్ఎస్‌పి కాలువల పడ్డ కారు
- ప్రమాదంలో తండ్రీ, కుమారుడు, కుమార్తె మృతి
- బతికి బయటపడ్డ భార్య



**వరంగల్,మార్చి 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లాలో శనివారం ఘోర ప్రమాదం జరిగింది. స్వగ్రామానికి బయలుదేరిన ఓ కుటుంబాన్ని మార్గ మధ్యలోనే మృత్యువు కాటేసింది. ఈ ఘటనలో తండ్రి, కుమార్తె, కుమారుడు మృతి చెందగా, భార్య ప్రాణాలతో బయటపడింది. వివరాల్లో వెళితే.. వరంగల్ జిల్లా నెల్లికుదురు మండలం మేచరాజుపల్లికి చెందిన ప్రవీణ్ కుటుంబంతో సహా హనుమకొండలో ఉంటున్నారు. శనివారం స్వగ్రామానికి వెళ్లేందుకు భార్య, పిల్లలతో కలిసి కారులో బయలుదేరారు. సంగెం మండలం తీగరాజుపల్లి వద్దకు రాగానే ప్రవీణ్‌కు ఛాతీలో నొప్పి వచ్చింది. దీంతో వరంగల్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుందామని వెనుదిరిగారు. యూటర్న్ తీసుకుంటున్న క్రమంలో కారు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న ఎస్ఆర్ఎస్‌పీ కాల్వలో పడింది. కాల్వలో కొట్టుకుపోతున్న కృష్ణవేణిని స్థానికులు గమనించి రక్షించారు. సాయివర్ధన్ (2) అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రవీణ్ (34), కుమార్తె చైత్రసాయి(4) గల్లంతయ్యారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు కాలువలో నీటి ప్రవాహన్నా తగ్గించి గాలింపు చేపట్టారు. అగ్నిమాపక సిబ్బంది, స్థానికుల సాయంతో కారుతో పాటు గల్లంతైన ఇద్దరి మృతదేహాలను వెలికి తీశారు. ఘటనా స్థలిలో కుమారుడు సాయివర్ధన్ మృతదేహాన్ని హత్తుకుని కృష్ణవేణి రోధిస్తున్న తీరు స్థానికులను కంటతడి పెట్టించింది. సంతోషంగా స్వగ్రామానికి వెళ్తోన్న కుటుంబాన్ని రోడ్డు ప్రమాదం చిన్నాభిన్నం చేయడంతో ప్రవీణ్ స్వగ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం వరంగల్ ఆసుపత్రికి తరలించారు.

## మహిళలంటే సమాజంలో చిన్నచూపు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మహిళలందరికీ అంతర్జాతీయ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. మహిళలంటే సమజంలో ఇంకా చిన్న చూపు చూస్తున్నారు.. మహిళలు అంటే సెకండ్ గ్రేడ్ వర్కర్స్ లా చూస్తున్నారని అన్నారు. ఆపదలో ఉన్న మహిళలు, అమ్మాయిలను ఆదుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో మహిల వ్యక్తిత్వం వికాసం కోరుకోవాలి.. సమాజంలో మహిళలను ఎదుగనిద్దం, కాపాడుదామని మంత్రి సీతక్క తెలిపారు. మరోవైపు.. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర మహిళలకు చేయూత అందిస్తున్నారని, పోలీస్ శాఖ ఫ్రీ హాండ్ ఇచ్చారని అన్నారు. రాష్ట్ర మహిళలకు ప్రభుత్వం నుంచి అమలయ్యే అన్ని హామీలను అందిస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. మహిళల ఎదుగుదల గుర్తింపు కోసం అంతర్జాతీయ మహిళ దినోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళలు కష్టాలు అధిగమించి ముందుకు వెళుతున్నారు.. మహిళల భద్రత తమ బాధ్యత అని అన్నారు. మంత్రి సీతక్క ఎన్నో ఒడిదొడుకులు ఎదురుకుని ఈరోజు మన ముందు మంత్రిగా నిలబడ్డారని చెప్పారు. మహిళలు, అమ్మాయిల కోసం సిటి పోలీస్ / షీ టీమ్స్ ఎన్నో భద్రత చర్యలు తీసుకున్నాయని తెలిపారు. మహిళల భద్రత, శాంతి భద్రతలు కాపాడడంలో తాము రాజీపడమని సీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ పాల్గొన్నారు.

## హామీల్లో కోతలు.. రైతులపై వంచన ఒక్కటే రేవంత్‌కు తెలుసు

(మొదటి పేజీ తరువాయి)



గోరంత, చెప్పుకునేది కొండంత అన్నట్లుంది కాంగ్రెస్ తీరు. డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఇచ్చిన సమాధానం ప్రకారం, సుమారు రూ. 5 వేల కోట్ల వడ్డీ లేని రుణాల బకాయి ఉంది. బకాయిలే చెల్లించని కాంగ్రెస్ ప్రభుత్వం, ఐదేళ్లలో లక్ష కోట్ల రుణాలు ఎలా ఇస్తుంది? కాంగ్రెస్ ప్రభుత్వ తీరు వల్ల మహిళలు కోటీశ్వరులు కాదు, అప్పుల పాలయ్యే పరిస్థితి వచ్చిందని హరీశ్‌రావు విమర్శించారు. 'మహిళలకు ప్రతి నెలా రూ. 2500' ఇస్తామని ఆరు గ్యారెంటీల్లో మొట్ట మొదటి హామీగా చెప్పి ఏడాదిన్నరగా అమలు చేయని రేవంత్ సర్కారు, ఈరోజు ఇందిరా మహిళా శక్తి పేరిట వేడుకలు నిర్వహించడం సిగ్గుచేటు. మహాలక్ష్మి పథకం కింద రాష్ట్రంలోని ప్రతి మహిళకు బకాయి పడ్డ రూ. 37,500 ఎప్పుడు చెల్లిస్తారు? రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటితే, చేతలు మాత్రం గడప దాటవు అని మరోసారి నిరూపితమైంది. గ్యారెంటీలు, 420 హామీలు అని అన్ని వర్గాల ప్రజలను మోసం చేసినట్లే రేవంతు సర్కారు, మహిళలను దారుణంగా వంచించింది. ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా, కేసీఆర్ గారు మహిళా సంక్షేమం, సాధికారత, స్వయం సమృద్ధి కోసం ప్రారంభించిన పథకాలకు మంగళం పాడారు అని హరీశ్‌రావు విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంలో కేసీఆర్ కిట్టు బంద్ అయ్యింది. కేసీఆర్ న్యూట్రీషన్ కిట్ బంద్ అయ్యింది. బతుకమ్మ చీరెలు బంద్ అయినయి. ఆరోగ్య లక్ష్మి బంద్ అయ్యింది. ఆరోగ్య మహిళ బంద్ అయ్యింది. పింఛన్ల పెంపు బంద్ అయ్యింది. కడుపు కోతలు మళ్లా పెరిగినయి. పెరిగిన క్రైం రేటుతో ఆడబిడ్డలకు భద్రత కరువైంది. నోటిఫికేషన్లు రాక, యువతుల ఉద్యోగ కలల సాకారం ప్రశ్నార్థకమైంది. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినవి అమలు చేయకుండా ఇన్నాళ్లూ కాలం వెల్లదీసారు. ఇప్పుడమో అన్నీ చేసినట్లు, మహిళలను కోటీశ్వరులను చేసినట్లు కోట్లు ఖర్చు చేసి ప్రచారం చేసుకుంటున్నారు. ఎన్నికలకు ముందు అరచేతిలో వైకుంఠం, అధికారంలోకి వచ్చాక అబద్దాలు ప్రచారం చేసుకుంటం అన్నట్లుంది కాంగ్రెస్ వైఖరి అని హరీశ్‌రావు మండిపడ్డారు. మీ అభయహస్తం మేనిఫెస్టోలో చెప్పి, ఏడాదిన్నరగా మాట తప్పిన హామీలను గుర్తు చేస్తున్నాను. మహాలక్ష్మి కింద ప్రతి మహిళకు నెలకు రూ. 2500. ఇప్పటికీ అమలు లేదు. సంవత్సరానికి 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇస్తమన్నరు. అతీగతీ లేదు. 18 ఏళ్లు పైబడి, చదువుకునే ప్రతీ యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్ ఇస్తమన్నరు. ఊసే లేదు. ఆడబిడ్డ పెళ్లికి లక్ష ఆర్థిక సాయంతో పాటు, తులం బంగారం ఇస్తామన్నరు. జాడే లేదు. మహిళా పారిశ్రామికవేత్తల కోసం నైపుణ్య శిక్షణా కేంద్రంతో పాటు, ప్రత్యేక నిధి ఏర్పాటు చేస్తమన్నరు. పత్తాలేదు. డ్వాక్రా సంఘాలకు పక్కా భవనాలు నిర్మిస్తం అన్నరు. ప్రస్తావన లేదు. పుట్టిన ప్రతి ఆడ బిడ్డకు ఆర్థిక సాయంతో కూడిన 'బంగారు తల్లి' పథకాన్ని పునరుద్ధరిస్తం అన్నరు. పథకమే లేదు. అంగన్‌వాడీ టీచర్లకు నెలసరి వేతనం 18,000 లకు పెంచుతూ, ఇపిఎఫ్ పరిధిలోకి తెచ్చి ఉద్యోగ భద్రత కల్పిస్తం అన్నరు. ఆశా వర్కర్లకు తక్షణ మే వేతనాలు పెంచుతం అన్నరు. సోయి లేదు. ఇందులో ఒక్క హామీని అమలు చేయకుండా, నేడు వేడుకలు జరుపుకోవడం నవ్విపోదురు గాక నాకేంటి సిగ్గు అన్నట్లుందని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..

- యువజన కాంగ్రెస్ అలువాల కార్తీక్, గోవిందు శ్వేత ఆధ్వర్యంలో





**హనుమకొండ, మార్చి 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాకతీయ విశ్వవిద్యాల యంలో యువజన కాంగ్రెస్ అలువాల కార్తీక్, గోవిందు శ్వేత ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కాకతీయ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వారి కుమార్తె డాక్టర్ నాయిని గోదారెడ్డి హాజరయ్యారు. విశ్వ విద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థుల, అధ్యాపకులు,విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని,ఎన్నో పోరాటాల ఫలితంగా నేడు మనం ఈ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. విద్య,వైద్య రంగాల్లో మహిళలు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. మీరు చదువుతున్న కాకతీయ యూనివర్సిటీని జిల్లా ఎమ్మెల్యేలం అందరం కలిసికట్టుగా యూనివర్సిటీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని వెల్లడించారు.రాజకీయాలకు అతీతంగా విద్యా రంగం బలోపేతం కావాలని ఆయన పిలుపునిచ్చారు .రాణిరుద్రమ ఏలిన మన జిల్లాలో వారి పోరాట పటిమను ప్రతిబింబించేలా ఆడపిల్లలు చదువుకోవాలని కోరారు. ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ రామచంద్రం, హాస్టల్ డైరెక్టర్ డా. రాజ్ కుమార్, ఈసీ మెంబర్ చిర్ర రాజు గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు డా. గజ్జెల మల్లేష్, డా. సురాసి కృష్ణ, డా.తీగల ప్రేమ్ చందర్ సోల్తి, కిరణ్ కుమార్ గౌడ్, మట్టెడ కుమార్, మహ్మద్ పాషా, యువజన కాంగ్రెస్ నాయకులు సౌరం రాహుల్ వర్ధన్, నెమలి నితిన్, లేడీస్ హాస్టల్ డైరెక్టర్లు, విద్యార్థులు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

- నష్కల్ నుండి హసన్ పర్తి, నష్కల్ నుండి చింతలపల్లి నూతన రైల్వే బైపాస్ లైన్లను ఓ ఆర్ ఆర్ చుట్టూ అలైన్‌మెంట్ చేయాలని కోరిన ఎంపీ డా.కడియం కావ్య
- ఎంపీ డా.కడియం కావ్య విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన రైల్వే శాఖ మంత్రి
- రైల్వే బైపాస్ లైన్లను ఓ ఆర్ ఆర్ చుట్టూ అలైన్‌మెంట్ చేస్తామన్న కేంద్ర మంత్రి
- కాజీపేట డివిజన్ ఏర్పాటుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి ఢిల్లీలో కేంద్ర మంత్రిని మరోసారి కలుస్తాం
- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య





**హనుమకొండ, మార్చి 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర పర్యటన నేపథ్యంలో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న కేంద్రమంత్రిని రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్కతో కలిసి వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మర్యాద పూర్వకంగా కలిశారు. దక్షిణ భారతదేశానికి ముఖ్య కూడలిగా ఉన్న కాజీపేట జంక్షన్‌కు రైల్వే డివిజన్ గా అప్‌గ్రేడ్ చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ని కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కోరారు. తెలంగాణ పర్యటన నేపథ్యంలో శనివారం శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న కేంద్రమంత్రిని, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాజీపేట జంక్షన్ ను రైల్వే డివిజన్ గా అప్‌గ్రేడ్ చేయాలని వినతిపత్రం అందజేసి విజ్ఞప్తి చేశారు. నష్కల్ నుండి హసన్ పర్తి, నష్కల్ నుండి చింతలపల్లి నూతన బైపాస్ లైన్ కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఓ ఆర్ ఆర్ చుట్టూ నూతన బైపాస్ అలైన్ మెంట్ మార్చాలని కేంద్ర మంత్రిని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య కోరారు. ఈ విషయం పై వెంటనే సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి బైపాస్ ను ఓ ఆర్ ఆర్ చుట్టూ అలైన్మెంట్ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు తెలియజేసారు. వరంగల్ మహానగరం వేగంగా అభివృద్ధి చెందుతుంది అంటే అందుకు వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధుల టీం వర్క్ తోనే సాధ్యమవు తుందని ఎంపీ డా. కడియం కావ్య స్పష్టం చేశారు. కాజీపేట డివిజన్ అప్ గ్రేడ్ పై త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి ఢిల్లీలో కేంద్ర మంత్రిని మరోసారి కలుస్తా మని ఎంపీ తెలియజేసారు. అనంతరం ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మంత్రి కోమట్ రెడ్డి వెంకటరెడ్డి మహిళా మంత్రులను వరంగల్ ఎంపీ డా.కడియం కావ్యను శాలువాతో సత్కరించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవం




**రేగొండ, మార్చి 8 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** జయశంకర్ జిల్లా రేగొండ మండల కేంద్రంలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈరోజు ప్రపంచ మహిళ దినోత్సవ సందర్భంగా డాక్టర్ హిమబిందు ఆధ్వర్యంలో హాస్పటల్ సిబ్బందితో కలసి ఆనందాన్ని పంచుకొని కేక్ కట్ చేసి ఆమె మాట్లాడుతూ.స్త్రీలేకపోతే జననం లేదు .స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు. స్త్రీ లేకపోతే గమనం లేదు .స్త్రీ లేకపోతే సృష్టే లేదు మహిళ తల్లిగా చెల్లెగా బిడ్డగా భార్యగా. దేవతగా ఓ మహిళ నీకు వందనం అంటూ ఈ సందర్భంగా మహిళల అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు..

# అంతర్జాతీయ మహిళ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు





**హనుమకొండ, మార్చి 8(పిసిడబ్ల్యూ న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నేడు వర్ధన్నపేట టౌన్ కేంద్రం లోని బాలవికాస వారి ఆధ్వర్యంలో నిర్వహించిన బాల వికాస మహిళాభివృద్ధి అంతర్జాతీయ మహిళా దినోత్సవం లో ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి, కేక్ కట్ చేయించి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. బాలవికాస తరఫున కష్టపడుతూ తన కుమారున్ని ఆర్మీలోకి చేర్చి దేశ పౌరునిగా తీర్చి దిద్దిన తల్లి సుగుణవ్వను మహిళా దినోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే నాగరాజు ని బాల వికాస కన్వీనర్లను శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. పురుషులతో పాటు అన్ని రంగాల్లో మహిళలది సమాన పాత్ర ఉంటుంది అని చెప్పిన ఎమ్మెల్యే నాగరాజు కుటుంబ అభివృద్ధిలో స్త్రీ పాత్ర త్యాగపూరితమైనదన్నారు. “శక్తి స్వరూపిణి స్త్రీ.. బహుకృత రూపిణి స్త్రీ.. బహుముఖ ప్రజ్ఞాశాలి స్త్రీ మానవ సృష్టికి మూలకారిణి స్త్రీ అని అన్నారు. తల్లిగా తోబుట్టువుగా భార్యగా బిడ్డగా భిన్నరూపాలలో స్త్రీమూర్తి అందిస్తున్న సేవలు వెల కట్టలేనివి అని తెలిపారు. మహిళా మణి లేని ఇల్లు దీపం లేని కోవెల వంటిదని తెలియజేశారు. ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని చెప్పుకొంటుంటామని అది సత్యమన్నారు స్త్రీలను గౌరవించే చోట శాంతిసౌభాగ్యాలు విలసిల్లుతాయని ఎమ్మెల్యే నాగరాజు గారు అన్నారు. మానవ జాతికి మహిళ ఒక వరం. మహిళాభ్యుదయానికి చిత్తశుద్ధితో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మహిళా బంధుగా ఆదరణ పొందుతుందన్నారు అని బాలవికాస మహిళలను ఉద్దేశించి ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. బాల వికాస సంస్థ నుంచి సుగున అవ్వ ఎలాగైతే కష్టపడి ఆమె కొడుకును ఆర్మీకి పంపించి దేశ సైక్ సైనికులు తయారు చేసింది మీరు కూడా శ్రీ శక్తి మహిళా శక్తితో ధైర్యాన్ని పెంపొందించుకునే ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యేఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిపిసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేకర్ రావు, వర్ధన్నపేట పాక్స్ చైర్మన్ కొడకొని రాజేష్ ఖన్నా, వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆబ్బిడి రాజిరెడ్డి, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తుల్ల రవి, మాజీ సమ్మెట సుధీర్ గౌడ్, సీనియర్ నాయకులు అల్ అనిమిరెడ్డి కృష్ణరెడ్డి, ఎం.డి అఫ్సర్, పోశాల వెంకన్న గౌడ్, పాక సుజాత తో పాటు బాలవికాస సంఘం సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

# తిడుగు గ్రామ మహిళలకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి గుడ్ న్యూస్

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి చొరవతో తిడుగు గ్రామానికి బస్సు సర్వీసు
- 20 ఏళ్లుగా బస్సు సౌకర్యానికి నోచుకోని గ్రామస్థులు
- అదే బస్సులో తిడుగు గ్రామానికి వస్తా.... అంటూ మాట ఇచ్చిన ఎమ్మెల్యే



**హనుమకొండ, మార్చి 8(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రజల కష్టాలు తెలిసే నేత వాటి పరిష్కరించడానికి చూపే చొరవ అంతా ఇంతా కాదు. ఈ మధ్య కాలంలో అలాంటి వారు అరుదు. వారిలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి ఒకరు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎప్పుడు ముందు ఉంటారు. హనుమకొండ కనకదుర్గ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జఫర్గడ్ మండలం, తిడుగు గ్రామానికి చెందిన మహిళలు శనివారం ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిశారు. తమ గ్రామానికి 20 ఏండ్లుగా బస్సు సౌకర్యం లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే గారికి విజ్ఞప్తి చేసారు. మహిళల కష్టాలు విన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు వెంటనే స్పందించి ఆర్టీసీ అధికారులతో మాట్లాడి సోమవారం నుండి తిడుగు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు. వరంగల్ బస్టాండ్ నుండి ఐనవోలు, గరిమెళ్ళపల్లి, తిడుగు, సాగరం గ్రామాల మీదుగా జఫర్గడ్ వెళ్లే విధంగా బస్సురూట్ ఉండాలన్నారు. ఎమ్మెల్యే గారి సూచనలతో అధికారులు బస్సు సర్వీసును వెంటనే ప్రారంభిస్తామని అన్నారు. బస్సు సర్వీస్ ప్రారంభం రోజు తిడుగు గ్రామానికి అదే బస్సులో వస్తానని ఎమ్మెల్యే తెలియజేశారు. ప్రపంచ మహిళా దినోత్సవం రోజు తమకు ఎమ్మెల్యే గుడ్ న్యూస్ చెప్పారు అంటూ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి మహిళలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ములుగు జిల్లాలో రైస్ మిల్లు సీజ్

- రూ.2 కోట్ల విలువైన ధాన్యం పక్కదారి
- మిల్లు ఓనర్ పై క్రిమినల్ కేసు నమోదు 0 సివిల్ సప్లై డీఎం రాంపతి వెల్లడి



**మల్లంపల్లి ప్రతినిధి, మార్చి 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** రూ. కోట్ల విలువైన ధాన్యా న్ని పక్కదారి పట్టించిన మిల్లును ములుగు జిల్లా సివిల్ సప్లై అధికారులు సీజ్ చేశారు. మిల్లులో తనిఖీలు చేసి పెద్దమొత్తంలో ఫ్రాడ్ జరిగినట్లు తేల్చారు. మల్లంపల్లి మండలం రాంచంద్రాపూర్ లోని ఉమా బిన్ని రైస్ మిల్లులో శుక్రవారం డిప్యూటీ తహసీల్దార్లు (సివిల్సప్లై) నితీశ్, రాంచందర్, ఎంఆర్ఐ రమేశ్ తనిఖీ చే సినట్లు డీఎం రాంపతి తెలిపారు. 2023–24 సంవత్సరానికి చెందిన సుమారు 604.628 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ప్రభుత్వానికి ఇవ్వ లేదని గుర్తించామని పేర్కొన్నారు. రూ. 2.16 కోట్ల విలువైన ధాన్యాన్ని పక్కదారి పట్టించినట్లు రైస్ మిల్లులో తనిఖీలు చేస్తున్న సివిల్ సప్లై అధికారులు,.. తేల్చినట్టు చెప్పారు. అనంతరం మిల్లును సీజ్ చేసిన ఓనర్ భూక్యా ఉమాదేవిపై క్రిమినల్ కేసు నమోదు చేసినట్టు తెలిపారు. కాగా.. సివిల్ సప్లై అధికారులు రెండు రోజుల కిందనే మిల్లులో తనిఖీలు చేపట్టారని స్థానికులు చెబుతుండగా.. శుక్రవారం ప్రెస్ నోట్ రిలీజ్ చేయడంపై అనుమా నాలు వ్యక్తమవుతున్నాయి. రైస్ మిల్లర్ల అసోసియే షన్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టి వెంటనే సీజ్ చేసిన ఆఫీసర్లు మూడు రోజుల తర్వాత వెల్లడిం చడంతో విమర్శలు వస్తున్నాయి.






# నోరు రీతున్న హారిస్ వంటకాలు..

## - కారానాగడ్డలో ప్రారంభించిన ప్రొప్రైటర్ ప్రొఫెషనల్ చెఫ్ తాజ్...

**కరీంనగర్ టౌన్ మార్చి 08(పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని కారా?న గడ్డ మహమూదియా మస్జిద్ ఎదురుగా తాజ్ హరీస్ ను ప్రొప్రైటర్ ప్రొఫెషనల్ చెఫ్ తాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తాజ్ మాట్లాడుతూ.. శుచి, శుభ్రత తో పాటు మంచి ప్రమాణాలతో సేవలు అందించినప్పుడే ప్రజల మన్ననలు పొందుతామన్నారు. సరసమైన ధరలకు హరీస్ ను అందుబాటులో ఉంచామని సామాన్యులకు సైతం హరీస్ ను విక్రయించాలని సంకల్పంతో ప్రారంభించినట్లు తెలిపారు.

# జాతర పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...



**తిమ్మాపూర్,మార్చి08(పీసీడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలోని శ్రీ సీతారామ లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాల (జాతర) పోస్టర్ ను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ బండారిపల్లి లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, మార్క నర్సయ్య, నేదునూరి ఎల్లయ్య, కాసర్ల సమ్మయ్య, రొడ్డ సాగర్, డైరెక్టర్లు గాజుల అంజయ్య, బి.శ్రీనివాస్, కె.లక్ష్మిరాజం, ఆలయ కార్యనిర్వాహక అధికారి నాగుల అనిల్ కుమార్ ఉన్నారు.

# నిస్సహాయస్థితిలో మహిళలను చేరదీస్తున్న కరీంనగర్ సఖి సెంటర్..



**కరీంనగర్ టౌన్, మార్చి 08(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ కలెక్టరేట్ లో కొన్ని రోజులుగా కొడుకుతో సహా రోడ్డు పక్కన ఫుట్ పాత్ పైన జీవిస్తున్న మహిళను మహిళ దినోత్సవం రోజు అధికారులు సఖి సెంటర్ కు తరలించి, బాబును చైల్డ్ వెల్ఫేర్ హోమ్ కు తరలించారు. మహిళా దినోత్సవం రోజున ఆ మహిళను, బాబును అధికారులు తరలించడంతో స్థానికులు అధికారులను అభినందిస్తున్నారు.

# ధరూర్ గ్రామంలో శ్రీ పాటి మీది శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం శివ పంచాయతన ప్రాణ ప్రతిష్ఠ

**జగిత్యాల, మర్చి 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** రూరల్ ధరూర్ గ్రామంలో శ్రీ పాటి మీది శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం శివ పంచాయతన ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం మూడు రోజులపాటు జరగనున్నాయి . ఈ సందర్భంగా యాగశాల ప్రవేశం, ఉదయం పుణ్యవచనం రక్షాబంధనం, వాస్తు క్షేత్ర పాలక యోగిని బ్రహ్మాది మండలాది స్థాపనాలు, ఏకకుండాత్మక హవనము, జలాధివాసం పూజా కార్యక్రమాలు వేద పండితులు రావులపల్లి శేషు శర్మ, సిరిసిల్ల రాధాకృష్ణ శర్మ, కుంటికర్ల శ్రీనివాస్ శర్మ, గొల్లపల్లి కృష్ణ శర్మ , కేదార్ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# పోత్కపల్లి పోలీస్ స్టేషన్‌లో మహిళా దినోత్సవ వేడుకలు



**ఓదెల: మార్చి 08(పీసీడబ్ల్యూ న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని ఈ రోజు పోత్కపల్లి పోలీస్ స్టేషన్ నందు యస్ ఐ దీకొండ రమేష్ అద్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలను నిర్వహించారు.మొదటగా మహిళ పోలీస్ సిబ్బందికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యస్ ఐ దీకొండ రమేష్ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో మహిళలు ఏదో ఒక్క రంగంలో అని కాకుండా, విద్య, వైద్య ,పారిశ్రామిక, అంతరిక్ష ఇలా అన్ని రంగాల్లో రాణించడం హర్షనీయమని అన్నారు.అన్ని రంగాల్లోనూ మహిళలదే పోటీ అని, వారికి ఎవరు సాటి రారని కీర్తించారు. మహిళలకు ఓర్పు, సహనం ఎక్కువ, ప్రపంచానికి వెలుగు చూపేది మహిళ అని అన్నారు. పురుషులతో పోటీపడుతూ ఉద్యోగ అవకాశాల్లో, విధుల్లో వారితో సమానంగా మహిళలు పని చేయడం గొప్ప విషయం అని తెలిపారు. పురుషుల కన్నా మహిళకే పట్టుదల ఎక్కువ అని, కృషితో ఉద్యోగాలలో మరియు ఇతర రంగాల్లో పురుషులతో పోటీ పడుతున్నారని పేర్కొన్నారు. ఉన్నతంగా ఆలోచించిన మహిళ తన కుటుంబాన్ని ఉన్నత స్థాయికి చేర్చే సత్తా ఉందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా పోలీస్ శాఖలో తమ విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.మహిళా సాధికారత తోటే అభివృద్ధి సాధ్యం అని, ప్రతి ఒక్క మహిళ కూడా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని తెలియజేశారు. అనంతరం మహిళా పోలీస్ సిబ్బంది ప్రవల్లిక, రజిత, భారతిమ్మని సన్మానిచినారు. ఈ కార్యక్రమంలో ఏయస్ఐలు సుధాకర్, వీరస్వామి, రత్నాకర్, లక్ష్మి రాజం, హెచ్ సి కిషన్, శ్రీనివాస్, రాము, రాజేందర్, శివ శంకర్, రాజు, హరీష్, సతీష్ పాల్గొనారు.

# సుబ్బక్కపల్లి గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**టేకుమట్ల మార్చి 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలం లోని సుబ్బక్కపల్లి గ్రామంలో ఆర్ఎంపి అండ్ పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శి గొల్లెపెల్లి సంతోష్ గౌడ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ వారిచే ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. సర్వేంద్రియాణాం నయనం ప్రధానం కంటి వైద్య శిబిరానికి గ్రామంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. వందమంది పేషంట్లకు కంటి పరీక్షలు నిర్వహించి 40 మంది పేషెంట్లకు కంటిలో పొరలు,శుక్లములు వచ్చినట్లుగా గుర్తించి వారిని హైదరాబాదులోని పుష్పగిరి కంటి హాస్పటల్ నందు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేపిస్తామని లయన్స్ క్లబ్ జనరల్ సెక్రటరీ అప్తాలా మిక్ గుంటోజు వెంకన్న తెలిపారు.ఇలాంటి కార్యక్రమా లు ఉచిత కంటి పరీక్షలు ప్రతి సంవత్సరం మా గ్రామంలో నిర్వహించాలని గొల్లెపెల్లి సంతోష్ లయన్స్ క్లబ్ వారిని గ్రామ ప్రజలు కోరడం జరిగింది అనంతరం వారు కృతజ్ఞతలు తెలిపారు.

# గరిమిళ్లపల్లి - ఓడేడు మధ్య తాత్కాలిక రోడ్డు పునరుద్ధరణ పనులు పూర్తి

**టేకుమట్ల, మార్చి 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎమ్మెల్యే గండ్రసత్యనారాయణ రావు ప్రత్యేక చొరవ.. పోలీస్, పీఆర్ అధికారుల సహకారంతో రోడ్డు పునరుద్ధరణ పనులు.. కొనసాగుతున్న రాకపోకలు. ఎమ్మెల్యే జీఎస్సార్ కు కృతజ్ఞతలు తెలుపుతున్న రెండు జిల్లాల ప్రజలు..టేకుమట్ల మండలం గరిమిళ్లపల్లి శివారు కలికోటపల్లి – పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడ్ మధ్య ఉన్న మానేరు వాగులో ఉన్న తాత్కాలిక మట్టి రోడ్డును కొందరు వ్యక్తులు జెసిబి తో గుంతలు తీసి, రాకపోకలకు అంతరాయం ఏర్పాటు చేశారు. కాగా, అటు పెద్దపల్లి జిల్లా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజలు వారి ప్రయాణాలకు ఇబ్బంది పడుతున్న విషయం ఎమ్మెల్యే దృష్టికి వచ్చింది.ఇట్టి విషయంపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పోలీసు, పీఆర్ అధికారులతో మాట్లాడి వారి సహకారంతో తాత్కాలిక మట్టి రోడ్డు పునరుద్ధరణ పనులను ఈరోజు శనివారం పూర్తి చేయించారు. దీంతో, రెండు జిల్లాల మధ్య మానేరు వాగులో ప్రస్తుతం రాకపోకలు కొనసాగుతున్నాయి. దీంతో, రెండు జిల్లాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సీఐ మల్లేష్, టేకుమట్ల ఎస్సై సుధాకర్, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు ఉన్నారు.



# వైజ్ఞానిక ప్రదర్శనలతో నూతన ఆవిష్కరణలు...

- సైన్స్ ఫెయిర్ ప్రారంభోత్సవ సభలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి.
- నూతన ఆవిష్కరణలకు శాస్త్ర,వైజ్ఞానిక ప్రదర్శనలు తోడ్పడతాయ్..
- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ...





**మానకొండూర్,ఫిబ్రవరి08(పీసీడబ్ల్యూ న్యూస్):** మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మానకొండూర్ మండల కేంద్రంలోని వేద హైస్కూల్ లో ఏర్పాటు చేసిన శాస్త్ర విజ్ఞాన ప్రదర్శన సైన్స్ ఫెయిర్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ శాస్త్ర,వైజ్ఞానిక ప్రదర్శనలు వల్ల విద్యార్థుల్లో శాస్త్రీయ నైపుణ్యాలను పెంచవచ్చున్నారు.విద్యార్థుల్లో దాగి ఉన్న శాస్త్ర సాంకేతిక (విజ్ఞాన, గణితశాస్త్ర) నైపుణ్యాలను వెలికితీసి వారి ప్రతిభకు సైన్స్ ఫెయిర్ లు పదును పెడతాయన్నారు. విద్యార్థుల్లో విజ్ఞానం పెంపుతోపాటు నూతన ఆలోచనలు రేకెత్తించేందుకు ఉపాధ్యాయుల కృషి చేయాలన్నారు.అన్ని విద్యాసంస్థల్లో సైన్స్ ఫెయిర్ లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.పాఠశాల దశ నుంచి సైన్స్, గణితం సబ్జెక్టుల్లో పట్టు సాధించే విధంగా విద్యార్థులను తయారు చేయడంలో ఈ ప్రదర్శనలు ఎంతో దోహదం చేస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యంగా విజ్ఞాన శాస్త్రం – సాంకేతిక అభివృద్ధిపై ప్రాజెక్టు మోడల్స్‌కు ప్రాధాన్యం కల్పించేలా చర్యలు ఈ అన్ని పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులను సిద్ధం చేయాలని ఆయన కోరారు.అన్ని పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తమ విద్యార్థులను వైజ్ఞానిక ప్రదర్శనలోని ఉప అంశాల వారీగా ప్రాజెక్టులను తయారు చేసేలా చూడాలన్నారు. విద్యార్థులు చదువును నిర్లక్ష్యం చేయకూడదని,చిన్నప్పుడే సాధించాలనుకునే లక్ష్యాలపై బీజం పడాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి అన్నారు. విద్యార్థులు ఉన్నత ఆశయాలతో ముందుకు సాగాలని,భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాక్షించారు.'రైతు కోసం సైన్స్ అండ్ టెక్నాలజీ' పేరుతో రూపొందించిన పలు ప్రాజెక్టులను ప్రదర్శించిన విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయులను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి శాలువాలతో సత్కరించారు. ఈ సమావేశంలో వేద స్కూల్ ప్రిన్సిపాల్ శ్యాంసుందర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, పార్టీ నాయకులు సుదగోని లక్ష్మినారాయణ గౌడ్, ఒగ్గె దామోదర్, మర్రి ఓదెలు యాదవ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, కొండ్ర సురేష్, ప్రేమ్ కుమార్, తాళ్లపల్లి నరేష్, నాగిశెట్టి నాగయ్య, వాల అంజిత్ రావు, ఇర్ఫాన్, బండి మల్లేశం చలిగంటి సంపత్, ఏగోళపు శ్రీనివాస్, సాయిరి దేవయ్య, తోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వంకై సమరమే ఉమెన్స్ డే



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 8(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ సంధర్భంగా కె వి పి ఎస్ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని కుల వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు మాట్లాడుతూ. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఒక వేడుక సత్కారాలు ఉత్సవాలకు పరిమితం చేస్తూ కేక్ కటింగ్ లు చీరల పంపిణీలు కొద్దిమంది మహిళలకు శాలువాలు కప్పి సన్మానాలు సత్కరించడంతో ముగుస్తుంది.ప్రతీ ఏటా ఇదే తంతు. మహిళా దినోత్సవం అంటే కేవలం సంబరం మాత్రమే కాదు అది సమానత్వం కోసం సాగిన సమరమే ఉమెన్స్ డే గా గుర్తించాలి.పని గంటలు తగ్గాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పని ప్రదేశాల్లో మహిళలలకు భద్రత కల్పించాలని అంతర్జాతీయంగా మహిళలోకం గర్జించిన రోజు .అది మహిళ మహోజ్వల పోరాట దినం.ఆ మహిళా ఉద్యమానికి జర్మనీదేశానికి చెందిన వీరనారి క్లారా జెట్కిన్ నాయకత్వం వహించారు 1910మార్చి 8న న్యూయార్క్ లో జరిగిన ఇంటర్నేషనల్ ఉమెన్స్ కన్వెన్షన్ తమను మనుషులుగా గుర్తించాలని తమ పనికి తగిన వేతనం ఇవ్వాలని పని గంటలు తగ్గాలని సుమారు 130 దేశాలను ఆహ్వానించి ఆమె నాయకత్వంలో ఏర్పడిన సమావేశ దినమే ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే.సమాజంలో సగభాగం ఉన్న మహిళలకు సాటి మనిషిగా గౌరవం దక్కటం లేదు. మతాలన్నీ మహిళను మనిషిగా గుర్తించలేదు. వంటింటి కుందేలుగా మార్చాయి ద్వితీయశ్రేణి పౌరురాలుగా మార్చాయి 3000 సంవత్సరాల మనుస్మృతి స్త్రీలకు సంబంధించిన 67 శ్లోకాలు ఉండగా కేవలం ఒక శ్లోకం మాత్రమే మహిళా గౌరవాన్ని చూపుతూ మిగిలిన 66 శ్లోకాలలో మహిళలను నీచంగా చూసింది ".నస్త్రీ స్వాతంత్ర్య మనర్హతి" అని పేర్కొన్నాయి. ,మహిళను చదువుకు దూరం చేసింది సంపదలో అధికారం లేదు. కుటుంబ ఆస్తికి అనర్హూరాలుగా ప్రకటించింది. పురుషుడితో సమానమైన వేతనం ఇవ్వకుండా ఆడదానివంటూ అరకూలిచ్చి అవమానించింది పురుషుడి కామకాంక్ష తీర్చే యంత్రంగా మార్చింది.మతం పేరుతో జరిగే ధర్మాలన్నీ స్త్రీలను అణిచివేసే విధంగా ఉన్నాయి ముస్లిం మతంలో స్త్రీ శరీరం నిండుగా బుర్కావేసుకొని కేవలం కండ్లు మాత్రమే కనిపించే విధంగా ఉండాలి వంటింటికీ పరిమితమై ఉండాలి.తమ ఆరాధ్య దైవమైన అల్లాను కొలుచుకునే అవకాశంలేదు ఆమెకు మజీద్ లోకి రానివ్వరు ఎవరైనా చనిపోతే సమాధి దగ్గరికి మహిళలను రానివ్వరు.ప్రత్యేకించి బిజెపి పాలిత రాష్ట్రాల్లో మరీ ఎక్కువగా జరుగుతున్నాయి చట్టసభల్లో 33% రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం నేటికీ ఆమోదించలేకపోయింది మిగతా మత విద్వేషాలు రెచ్చగొట్టే చాలా బిల్లులు ఆమోదించుకుంది.రాష్ట్రంలో ఏర్పాటు చేసిన షీ టీంలు ఏమాత్రం ప్రయోజనకారిగా లేవు ప్రేమించలేదని గొంతు కోయడాలు ,గ్యాంగ్ రేపులు కొనసాగుతున్నాయి గతంలో ప్రియాంక రెడ్డి టేకు లక్ష్మి లపై గ్యాంగ్ రేప్ జరిగింది. ఇటీవల ఇబ్రహీంపట్నం లో పోలీస్ కానిస్టేబుల్ నాగమణిని తక్కువ కులం వాడితో ప్రేమించి పెళ్లి చేసుకున్నదని తోడబుట్టిన తమ్ముడు కారుతో ఢీ కొట్టి క్రూరంగా హత్య చేశాడు సీనియర్ జర్నలిస్టు ప్రశ్నించే గొంతుకగా ఉన్న గౌరీ లంకేశ్వర్ ను మతోన్మాద దుండగులు కిరాతకంగా హత్యగావించి జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ వెళ్లిపోయారు. స్త్రీ పురుష సమానత్వం కోరేవారు చట్టసభల్లో 33% రిజర్వేషన్ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించాలి స్థానిక సంస్థల ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి ఆడపిల్లలను పుట్టనీయాలి చదవనీయాలి ఎదగనియ్యాలి. ప్రకృతిలో సంపదలోమహిళలకు సమన్యాయం దక్కాలి.అసమానతలు లేని సమ సమాజాన్ని స్వాగతించాలి.

# స్థానిక ఎన్నికల్లో మైనార్టీలకు రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి BMRPF వినతి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 8(పిసిడబ్ల్యూ న్యూస్):** భారత్ మైనార్టీస్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం , స్థానిక సంస్థల ఎన్నికల్లో మైనార్టీలకు రిజర్వేషన్ కల్పించి రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని కలిసి విజ్ఞప్తి చేశారు.ఈ సంధర్భంగా వారు మట్లాడుతూ విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు అన్ని రంగాల్లో మైనార్టీలకు 10% రిజర్వేషన్లు పకడ్బందీగా అమలు చేయాలని కోరింది,బీసీ కులగణన ప్రక్రియ. పారదర్శకంగా చేయ డంతో పాటు,మైనార్టీలకు 10 శాతం స్థానిక సంస్థలు, ఎమ్మెల్యే, ఎంపీ స్థానాల్లో ఖచ్చితంగా రిజర్వేషన్లు అమలు జరిగేలా చూడాలని బి ఎమ్ ఆర్ పి ఎఫ్ డిమాండ్ చేసింది,తెలంగాణ ప్రభుత్వ మంత్రివర్గంలో ఇద్దరు మైనారిటీలకు చోటు కల్పించాలని,ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని కలిసిన BMRPF నాయకత్వం కోరింది, భారత్ మైనారిటీస్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ ఇస్మాయిల్ తో పాటు బిఎమ్ఆర్పిఎఫ్ నాయకులు అసిఫ్ హుస్సేన్ షబ్బీర్ అలీ కి వినతి పత్రం అందజేశారు.

# తెలంగాణ భవన్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

- ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ కవిత



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 8(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ సందర్భంగా కవిత మట్లాడుతూ మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయకపోవడంతో రాజకీయంగా నష్టపోతున్న మహిళలు.మహిళా రిజర్వేషన్ చట్టాన్ని జనగణనతో ముడిపెట్టి ఇప్పటికీ కేంద్రం అమలు చేయడం లేదు.మహిళా రిజర్వేషన్లు అమలు కానందువల్ల మహారాష్ట్ర, ఢిల్లీ, హర్యానా వంటి ఎన్నికలు జరిగిన రాష్ట్రాల్లో మహిళలు తీవ్రంగా నష్టపోయారు.జనగణనకు బడ్జెట్ లో ఎందుకు నిధులు పెట్టలేదు? త్వరగా జనగణన చేస్తే.. రాబోయే బీహార్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో మరింత మంది మహిళలు ఎమ్మెల్యేలు అవుతారు ప్రతీ మహిళకు రూ.2500 ఇస్తామన్న హామీని అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడుతాం.మహిళా సంఘాల ద్వారా అద్దెకు తీసుకుంటున్న బస్సులకు ఆర్టీసీ సకాలంలో కిరాయి చెల్లిస్తుందా లేదా స్పష్టత ఇవ్వాలిఅంగన్ వాడీ, ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం జీతాలు పెంచకపోవడం సరికాదు మహిళలను ఎలా కోటీశ్వరులను చేస్తారో నిర్దిష్టమైన ప్రణాళికను ప్రభుత్వం బహిర్గతం చేయాలి.కేసీఆర్ మహిళా కేంద్రీకృత పాలన చేశారు.మహిళల కోసం కేసీఆర్ అనేక పథకాలు, కార్యక్రమాలు చేపట్టారుకేసీఆర్ పెట్టిన పథకాలను తీసేసే కర్నోటక ప్రభుత్వం రాష్ట్రంలో ఉందికేరళ ప్రభుత్వ పాఠ్య పుస్తకాల్లో మహిళ, పురుషుల సమానత్వపు బొమ్మలు ప్రచురిస్తున్నారు. అలాంటి చర్యలు తెలంగాణలో కూడా రావాల్సి ఉంది.సమాజం ఎదుగుదలలో మహిళల పాత్ర గణనీయంప్రపంచ వ్యాప్తంగా మహిళలకు సమాన హక్కులు, గౌరవం, నిర్ణయాధికారం రావాల్సి ఉంది. అప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందిచిట్యాల ఐలమ్మ, రాణి రుద్రమదేవి వంటి వీర మహిళలు తెలంగాణ గడ్డపై పుట్టడం మనకు గర్వకారణంమహిళలకు కులమతాలు లేవు.. మహిళలది ఒకే కులం.మహిళలు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలి ఇళ్లలో మహిళలు ద్వితియ శ్రేణి పౌరులుగా ఉంటున్నారన్న వాదన వీగిపోవాలిఅమెరికాలో 40 శాతం మహిళలు ఉద్యోగాలు చేస్తుంటే భారత్ లో మాత్రం అది 17 శాతంగానే ఉందిదేశంలో 50 శాతం మహిళలు ఉద్యోగాలు చేస్తే దేశ జీడీపీకి మనం రూ. 5 లక్షల కోట్ల ఆదాయం ఇవ్వగలుగుతాంకానీ మహిళలు ఉద్యోగాలు చేయడానికి గల సౌకర్యాలు ఉన్నాయా? అన్నది ఆలోచించాలిభూగర్భ గనుల్లో పనిచేయడం నుంచి అంతరిక్షంలోకి వెళ్లే వరకు మహిళలు ఎదిగారుఅయినా అనేక అవాంతరాలు ఉన్నాయి.. వాటిని అధిగమించాల్సిన అవసరం ఉంది అని కవిత చెప్పారు.

# సునీల్ రావును చూసి ఊసరవెల్లి సిగ్గుపడుతుంది...

- బండిని ప్రసన్నం చేసుకోవడానికే మంత్రి పొన్నంపై విమర్శలు.
- పులి ఆంజనేయులు గౌడ్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్.

**కరీంనగర్,మార్చ్08(పీసీడబ్ల్యూ న్యూస్):** జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేసి పులి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ రంగులు మార్చే ఊసరవెల్లి కంటే అద్వానంగా పార్టీలు మారిన మాజీ మేయర్ సునీల్ రావుకి మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి లేదని మండిపడ్డారు.మాజీ మేయర్ సునీల్ రావు బండి సంజయ్ భజన చేస్తూ ప్రసన్నం చేసుకోవడానికి మంత్రి పొన్నం మీద కాంగ్రెస్ పార్టీ మీద విమర్శలు చేస్తున్నాడే తప్ప అంతకుమించి ఏమీ లేదని ఏద్దేవా చేశారు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి 19వేల పై చీలుకు ఓట్లు చెడిపోవడం వలన ఈరోజు బిజెపి అభ్యర్థి గెలిచాడే తప్ప అంతకుమించి ఏమీ లేదని ఎద్దేవా చేశారు.. గత అసెంబ్లీ ఎలక్షన్స్ లో 119 నియోజకవర్గాలకు గాను కేవలం ఎనిమిది చోట్ల మాత్రమే బిజెపి అభ్యర్థులు గెలిచారు అది మర్చిపోయిన మాజీ మేయర్ సునీల్ రావు సంజయ్ ని ప్రసన్నం చేసుకోవడానికి ప్రగల్బాలు పలుకుతున్నాడే తప్ప అంతకుమించి ఏమీ లేదు మేయర్ గా పనిచేసిన కాలంలో కరీంనగర్ స్మార్ట్ సిటీలో జరిగిన అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి కేసుల నుండి బయటపడడానికి బండి సంజయ్ కాళ్లు పట్టుకొని బిజెపిలోకి పోయిన మాజీ మేయర్ సునీల్ రావు ఈరోజు కాంగ్రెస్ పార్టీ మీద విమర్శనాస్త్రాలు చేస్తున్నాడు.. సొంత బిజెపి పార్టీలో ఉన్న కార్పొరేటర్లు మేయర్ సునీల్ రావును వ్యతిరేకిస్తున్న మాట నిజం కాదా చెప్పాలి.. కరీంనగర్ అభివృద్ధి ప్రదాత కేవలం పొన్నం ప్రభాకర్ ని 2009 నుంచి 2014 వరకు పొన్నం ప్రభాకర్ ఎంపీగా ఉన్నప్పుడే వరంగల్ నుండి జగిత్యాల వరకు ఫోర్ లైన్ల రహదారి నిర్మాణం చేపట్టిన మాట నిజం కాదా? బండి సంజయ్ రెండుసార్లు ఎంపీగా కేంద్రమంత్రిగా ఏం చేశాడు ప్రజలకు తెలియజేయాలని పులి ఆంజనేయులు గౌడ్ పేర్కొన్నారు. సునీల్ రావు మాటలను చూసి కరీంనగర్ ప్రజానీకం నవ్వుతున్నారే తప్ప అంతకుమించి ఏమీ లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, కరీంనగర్ ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ లింగంపల్లి బాబు, మాజీ కార్పొరేటర్ టేల భూమన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగల విద్యాసాగర్, నాగుల సతీష్, కొలగాని అనిల్, బండి పెల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఆకాశమే హద్దుగా ఎదగాలి

**● కాజీపేట 45వ డివిజన్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ● కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కర్ర హరీష్ రెడ్డి**







**హనుమకొండ, మార్చి 8(పిసిడబ్ల్యూ న్యూస్):** మహిళలు తమ అనుకున్న లక్ష్యం వైపు ముందుకు సాగి, అన్ని రంగాల్లో రాణించి ఆకాశమే హద్దుగా ఎదగాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కర్ర హరీష్ రెడ్డి ఆకాంక్షించారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కాజీపేట మండల 45వ డివిజన్ పరిధిలో కడిపికొండ మున్సిపల్ కార్యాలయంలో 45 వ డివిజన్ మహిళా నాయకురాలు నర్మేట కృష్ణవేణి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కర్ర హరీష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మున్సిపల్ కార్మికులకు చీరలు పంపిణీ చేసి శాలువాతో సన్మానించి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కర్ర హరీష్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి మహిళా శక్తి ధీరత్వం, వీరత్వం ,మాతృత్వం కలగిన ఒక ధృడమైన బలం గల మహిళా తెలంగాణ ఉజ్జ్వల భవిష్యత్తు మన మహిళలలే..ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం , గృహ లక్ష్మి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 కి గ్యాస్ ,కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ఇందిరా మహిళా శక్తి మిషన్ -2025. ఈ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ నా శుభాకాంక్షలు అభినందనలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ గంగుల శ్రీనివాస రెడ్డి కడిపికొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి రమేష్, తారలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బషీర్ వారి సతీమణి, రాంపేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షులు రాజ మల్లారెడ్డి వెంకటస్వామి, యాదగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు దామెరుప్పుల కోటి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కట్కూరి రేవంత్, రాజు,హరీష్,నరేష్, పరమేష్, మహిళ కాంగ్రెస్ నాయకులు కోమల, తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి జనఔషధ నిర్వహణ మీద ప్రజలకు అవగాహన కల్పించాలి

**● వారికీ చేరువ కావాలనే లక్ష్యంతో**

**ప్రతి షాపు దగ్గర, బస్తీలలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 8(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇది పాపులారిటీకోసమో మోడీ పేరు కోసమో పెట్టింది కాదు. చిన్న వయస్సులో వాళ్ళకి కూడా రీనల్ ఫెయిల్యూర్స్, హార్ట్ ఎటాక్ అవుతున్నాయి. వయస్సుతో నిమిత్తం లేకుండా అంతస్తుతో నిమిత్తం లేకుండా ఎట్లా వస్తున్నాయి అసలు తలచుకుంటేనే దుఃఖం వస్తది.పేద ప్రజానీకానికి ఒకవేళ రాకూడని ఆరోగ్య సమస్యలు వస్తే క్యాన్సర్ లాంటివో ,రెనల్ ఫెయిల్యూర్ లాంటివో, హార్ట్ అటాక్స్ లాంటివి వస్తే శాశ్వతంగా ఆ కుటుంబం అప్పుల ఊబిలో పూడుకు పోతుంది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే దేశంలో ఆత్మహత్యల మీద అధ్యయనం జరిగితే, ఆ అధ్యయనం లో చేయాల్సిన అంశం ఏమిటంటే కేవలం వ్యాపారాలు, వృత్తిలో నష్టం అవ్వడమే కాదు, ఆరోగ్య పరంగా కూడా కుటుంబాలు కూరుకుపోయినప్పుడు మరోమార్గం లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అని వచ్చింది. సహజంగా శ్రమ చేసే వాళ్ళకి ఆరోగ్య సమస్యలు రావు, ధనవంతులకు మాత్రమే ఆరోగ్య సమస్యలు వస్తాయి అని అనుకుంటా ఉంటాము. కానీ ఇప్పుడు మారిపోయింది.అంతస్థు లేదు, ఆస్థి లేదు వయస్సుతో నిమిత్తం లేకుండా అందరికి ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి.ఆ ఆరోగ్య సమస్యలతో ఎంత ఇబ్బంది పడుతారో కళ్లారా చూస్తా ఉంటాము. ప్రైవేట్ ఆసుపత్రిలో జాయిన్ అయితే ఆ వైద్యం కి అయ్యే నగదు కోసం ఆ తల్లి పడే వేదన అంత ఇంత కాదు. ఈ సమస్య ఈ ఒక్క రాష్ట్రానికి పరిమితం కావద్దు దేశంలో ఈ సమస్య ఉంది అని మొట్టమొదటి సారిగా భారత ప్రధానమంత్రి పేదరికం నుండి వచ్చిన వారు కాబట్టి ఆ బాధను అర్థం చేసుకున్న వారు కనుక ఆయుష్మాన్ భారత్ స్కిం తీస్కొచ్చారు.రోజు రోజుకు చిన్న పెద్ద తేడా లేకుండా,ఉన్న వాళ్ళు లేని వాళ్ళు అని తేడా లేకుండా కోట్లాది మంది ప్రజలకు అనేక రకాల వ్యాధులు వ్యాపిస్తున్నాయి. కిడ్నీ సంబంధిత వ్యాధులు, బిపి షుగర్ కాన్సర్ లాంటి వ్యాధుల బారిన పడినప్పుడు పేద వాళ్ళు చికిత్స చేపించుకునే స్థోమత లేక కాటికి దగ్గరవుతున్న పరిస్థితి చూడలేక ప్రధానమంత్రి గారు దేశవ్యాప్తంగా ఆయుష్మాన్ భారత్ స్కిం తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో రమణ రెడ్డి, కంటెండర్ బోర్డు మెంబెర్ నర్మద,వెంకట్, సౌరవ్ జైష్వల్, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# జీవన్ ఆధార్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు




**బయ్యారం,మార్చి 8(పిసిడబ్ల్యూ న్యూస్):** జీవన్ ఆధార్ సొసైటీ ఆధ్వర్యంలో బయ్యారం మండలంలో కేజీబీవీ విద్యాలయంలో మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఇ.నిర్మల అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు.జీవన్ ఆధార్ సొసైటీ డైరెక్టర్ సావిత్రిబాయి మాట్లాడుతూ 1977 లో ఐక్యరాజ్య సమితి నిర్ణయించిన మార్చి 8వ,తేది నాడు ప్రతి సంవత్సరం అన్ని దేశాలలో నిర్వహించడం జరుగుతుందని పని గంటలు తగ్గించాలని మగవారితో సమాన కూలీ ఇవ్వాలని ఉద్యమాలు ర్యాలీలు చేశారు.మహిళా హక్కులు అసమానతలు గురుంచి, మహిళలు ఏ ఏ రంగాలలో ఉన్నారని అనే విషయం చర్చించారు. స్త్రీల, ఆడపిల్లలపై జరుగుతున్న హింస లైంగిక దాడులు గురుంచి,బాల్యవివాహాలు,బాలల హక్కులు, అక్రమ రవాణా విషయాలు చర్చించుకుంటూ, కుటుంబంలో పిల్లల మీద దృష్టి పెట్టాల్సిన బాధ్యత కుటుంబ సభ్యులది అమ్మ నాన్నది అనే విషయాన్ని మాట్లాడుకోవడం జరిగిందని గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి చర్చించుకోవడం జరిగిందని మీడియా వల్ల ఎలాంటి ప్రభావ పడుతుంది అనే విషయము చర్చించుకుంటూ, సమాజం గురుంచి ఎలాంటి జాగ్రత్తలు పాటించాలనేది పిల్లలకు వివరించడం జరిగిందని ఈ కార్యక్రమం కో ఆర్డినేటర్ నాగరాజు అనుష,కవిత,వీరకుమారి,శైక్ల విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు మత్స్య శాఖలో ఇన్చార్జి పాలన

**● ఏళ్లు గడుస్తున్నా..కానరాని పూర్తిస్థాయి అధికారుల నియామకం**

**● తలెత్తుతున్న పాలనపరమైన ఇబ్బందులు**

**● మంత్రి సీతక్క వైపు మత్స్యకార సంఘాల చూపు**






**ములుగు ప్రతినిధి, మార్చి 8 (పీసిడబ్ల్యూ న్యూస్):** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రామప్ప చెరువు, లక్నవరం సరస్సుతో పాటు , గుండ్ల వాగు ప్రాజెక్టు, నరసింహ సాగర్ ప్రాజెక్టు, సమ్మక్క సారక్క బ్యారేజీ మరియు గోదావరి పరివాహక ప్రాంతమును ములుగు జిల్లా కలిగి ఉంది. అంతేకాకుండా జిల్లా పరిధిలో సుమారు 500 చెరువులు, కుంటలు ఉన్నాయి. దీని మీద ఆధారపడి 40 మత్స్య కార్మిక సంఘాలు మరియు 6 మహిళా సొసైటీలు ఉన్నాయి . ఇంత పెద్ద ఎత్తున నీటి వనరులు ఉన్న ములుగు జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో ఇన్చార్జి అధికారులతో పాలన కొనసాగించడం అనేది జిల్లా మత్స్య కార సంఘాల అభివృద్ధికి ఆటంకంగా మారిందనేది చర్చనీయాంశంగా మారింది. ఏళ్లు గడుస్తున్నా పూర్తిస్థాయి అధికారుల నియామకం జరగక పోవడంతో పాలనాపరమైన సమస్యలతో మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. **మంత్రి సీతక్క వైపు మత్స్యకారుల చూపు ...** ములుగు జిల్లాలో ఏళ్లు గడుస్తున్న మారని మత్స్యకార సంఘాల సమస్యలు , సంఘాల అభివృద్ధి కొరకై మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ చూపెట్టాలని భావిస్తున్నారు. ఏళ్లు గడుస్తున్నా ఇన్చార్జి పాలనతోనే కొనసాగించడం వల్ల మత్స్యకార సంఘాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని మత్స్యకార సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నేత రావుల శ్రీధర్ రెడ్డి ప్రెస్ మీట్

**● రేవంత్ రెడ్డి ఢిల్లీలో ఓ మీడియా**

**చర్చా వేదికలో అనేక అంశాలు ప్రస్తావించారు.**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 8(పిసిడబ్ల్యూ న్యూస్):** సీఎం, మంత్రుల మాటలను చూస్తుంటే రాష్ట్రంలో సుతి, మతి, గతి లేని ప్రభుత్వం ఉందని అర్థమవుతుంది. సీఎం, మంత్రుల మధ్య సమన్వయం లేదు.ఓ వైపు ఇప్పుడు సీఎం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేదు అంటున్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చినప్పుడు తమకు ఆర్థిక పరిస్థితి గురించి తెలుసు అన్నారు. నెలకు 500 కోట్ల రూపాయలు కూడా పెట్టుబడి వ్యయం చేసే స్థితి లేమని సీఎం అంటున్నారు.మరోవైపు అహ్మదాబాద్ కన్నా హైదరాబాద్‌లో మౌలిక సదుపాయాలు బాగున్నాయని ఒలింపిక్స్ నిర్వహిస్తామని అంటున్నారు.సీఎం రాష్ట్ర పరువు తీస్తున్నారు. మిస్ వరల్డ్ పోటీలకు, ఒలింపిక్స్ నిర్వహణకు అసలు సంబంధం ఉందా? సీఎం రేవంత్ రెడ్డి మాటలు జోకర్ మాటలు.కాంట్రాక్టర్లు తమ బిల్లులు చెల్లించాలని భట్టి ఛాంబర్ దగ్గర ధర్నా చేశారు. మొహం చూపించలేక వెనక గేటు నుంచి భట్టి పారిపోయారు. కాంట్రాక్టర్లకు, సర్పంచ్ లకు, ఉద్యోగులకు బిల్లులు చెల్లించని అసమర్థ ప్రభుత్వం ఇది. 20 శాతం కమిషన్లు తీసుకుని బిల్లులు ఇస్తున్నారు.గత ఒలింపిక్స్ నిర్వహణకు లక్షన్నర కోట్ల రూపాయల ఖర్చు అయ్యింది. అభివృద్ధి చెందిన దేశాలు కూడా ఒలింపిక్స్ నిర్వహణ నుంచి పారిపోతున్నాయి. “మింగ మెతుకు లేదు కానీ మీసాలకు సంపంగె నూనె” అన్నట్టు ఉంది రేవంత్ తీరు.ఒలింపిక్స్ నిర్వహణకు ముందు దేశం సిద్ధం కావాలి.. రాష్ట్రం కాదు. సీఎం సంచలనాల కోసం గప్పాలు కొడుతున్నారు. మిస్ వరల్డ్ పోటీలు నిర్వహిస్తున్నామని అంటున్న రేవంత్ రెడ్డి ఫార్ములా ఈ రేసును ఎందుకు తప్పు పట్టారు? ఫార్ములా-ఈ కి రూ. 45 కోట్లు ఖర్చయితే రూ.750 కోట్ల ఆదాయం వచ్చింది. రూ.250 కోట్ల రూపాయలతో మిస్ వరల్డ్ పోటీలు జరిగితే అందులో కూడా అవినీతి జరుగుతుందా? కేటీఆర్ పేరును ఫార్ములా ఈలో బద్నామ్ చేసి జైల్లో పెట్టాలనుకున్నారు.సీఎం రేవంత్ రెడ్డి ద్వంద్వ ప్రమాణాలు. ఈ ప్రభుత్వంలో చెప్పినవి ఏవీ అమలు కావడం లేదు.మార్చి 1 నుంచి రేషన్ కార్డుల పంపిణీ అన్నారు... ఏమైంది?తెలంగాణ దేశానికి రోల్ మోడల్ అని రేవంత్ ఓ వైపు అంటూ కేసీఆర్‌ను తిడితే ఎలా? 14 నెలల్లోనే తెలంగాణ దేశానికి మోడల్ అయిందా? కేసీఆర్ కృషితోనే తెలంగాణ రోల్ మోడల్ అయింది.జాతీయ వేదికల మీద రేవంత్ రెడ్డి తెలంగాణ పరువు తీయొద్దు.ముందు చిన్న కాంట్రాక్టర్లు, రిటైర్డ్ ఉద్యోగులు, మాజీ సర్పంచ్‌లకు బిల్లులు ఇచ్చిన తర్వాత సీఎం వేరే పెద్ద విషయాలు మాట్లాడాలి.అఖిల పక్ష ఎంపీ సమావేశానికి కాంగ్రెస్, ఎంఐఎం మాత్రమే హాజరయ్యాయి. ఇది అఖిల పక్ష మీటింగ్ కాదు, దిశా దిశ లేని మీటింగ్.8 మంది కాంగ్రెస్ ఎంపీలు, 8 మంది బీజేపీ ఎంపీలు కలిస్తే గుండు సున్నా... రాష్ట్రానికి ఒరిగేది ఏమీ లేదు.బీఆర్ఎస్ ఎంపీలకు తెలంగాణ సమస్యలపై పార్లమెంట్‌లో పోరాడే సత్తా ఉంది.రాష్ట్రంలో కాంగ్రెస్-బీజేపీ బంధం కొనసాగుతోంది.మోదీ-రేవంత్‌లు “బడే భాయ్ - చోటే భాయ్” లాగా వ్యవహరిస్తూ బీఆర్ఎస్‌ను అఖిల పక్ష సమావేశానికి పిలిస్తే ఎలా?

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన ఆధ్వర్యంలో మహిళా పోలీసులకు సన్మానం...



**కరీంనగర్ రూరల్,మార్చ్08 (పీసీడబ్ల్యూ న్యూస్):** కొత్తపల్లి పోలీస్ స్టేషన్ లోని మహిళా ఎస్సై స్వాతి, మహిళా కానిస్టేబుల్స్ దీపిక, జ్యోతి ,విజయ, సౌజన్య ,కు సన్మానం చేయడం జరిగింది. ఏఎస్ఐ పోచయ్య హెడ్ కానిస్టేబుల్ శ్రీశైలం కానిస్టేబుల్స్ ఖదీర్ పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ గోల్డెన్ శాతవాహన అధ్యక్షులు లయన్ మానవాడ శంకర్, కార్యదర్శి లయన్ ననువాల గిరిధర్ రావు, సెకండ్ వైస్ ప్రెసిడెంట్ లయన్ చిల పూరి రాములు ,థర్డ్ వైస్ ప్రెసిడెంట్ లయన్ మమత వేణు డైరెక్టర్స్ లయన్ బడి మురళి లయన్ చంద్రారెడ్డిలైలయన్ సభ్యులు పాల్గొన్నారు.






**జనసేన పార్టీ 12 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా 14న పిఠాపురంలో జరిగే ఉత్సవాలను విజయవంతం చేయండి**

**- జనసేన పార్టీ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ మిరియాల రామకృష్ణ**

**ఖమ్మం,8 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** నగరంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈనెల 14న జనసేన పార్టీ అధినేత , ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సొంత ఊరైన పిఠాపురంలో జనసేన పార్టీ 12 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జరిగే ఉత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా జనసేన పార్టీ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ మిరియాల రామకృష్ణ మాట్లాడుతూ ఆనాడు శ్రీ పవన్ కళ్యాణ్ ఎలాంటి సిద్ధాంతంతో పార్టీని స్థాపించారో నేటికీ కట్టుబడి అదేవిధంగా ఉందని , పార్టీ స్థాపించిన నాటి నుండి తనదైన శైలిలో ప్రజా గలాన్ని వినిపిస్తూ సమస్య పరిష్కారం కోసం ప్రశ్నిస్తూ పరిష్కార మార్గం చూపెట్టడం జరిగిందని ఆనాటి పరిస్థితుల వల్ల ప్రజాక్షేత్రంలో ఓడిపోయిన , వెనకడుగు వేయక విజయం అంటే ఇలా ఉండాలి అని దేశ ప్రజలు తన వైపు చూసేలా జనసేన పార్టీన్ని ముందుకు తీసుకెళ్తున్నారన్నారు . అవినీతి పరిపాలనకు ఆమడ దూరం ఉంటూ, ఆదర్శ పరిపాలన అందిస్తున్నాడు. అలాంటి నాయకుడు వెనక నేను నడుస్తూ , ప్రజలకు సేవ చేయడం నాకు అదృష్టంగా భావిస్తున్నాను . నాలాంటి నాయకులతో పాటు , ఎందరో యువతకు ఆదర్శంగా నిలుస్తున్న అధినేత పవన్ కళ్యాణ్ రానున్న రోజుల్లో దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేస్తూ , మంచి పరిపాలన అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను .తెలంగాణ సమస్యలపై తన దృష్టికి వచ్చిన ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా గమనిస్తూ జనసేన తెలంగాణ రాష్ట్ర నాయకులకు దిశా నిర్దేశం చేయడం కూడా జరిగింది . తెలంగాణ ప్రజలకు అందుబాటులో ఉండాలని , ప్రతి సమస్యపై పోరాడాలని , నియోజకవర్గ ఇన్చార్జులను ప్రకటించడమే కాక గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి సైతం కొన్ని నియోజకవర్గాలో అతి సామాన్య మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చిన యువతను ఎమ్మెల్యే అభ్యర్థులను నిలపడం జరిగింది . యువతను ప్రోత్సహించడంలో అధినేత పవన్ కళ్యాణ్ గారికి యువత పట్ల ఉన్న మక్కువ అర్థం అవుతుంది . నాలాంటి యువతను ప్రోత్సహించిన పార్టీ జనసేన పార్టీ అని మిర్యాల రామకృష్ణ తెలియజేశారు . ఆవిర్భావ సభకు ఖమ్మం అసెంబ్లీ జనసేన పార్టీ శ్రేణులు మరియు యువత అధిక సంఖ్యలో పాల్గొని అధినేత ఇచ్చే సందేశాన్ని నిశితంగా గమనించి ప్రజలకు చేరవేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మిరియాల జగన్మోహన్ , బండారు రామకృష్ణ , ఖమ్మం నగర అధ్యక్షులు మేడాబోయిన కార్తీక్ , ఉపాధ్యక్షులు బానోతు దేవేందర్ , తుడుముత్తం రాజ్ , పుల్లారావు , రమణ , అఖిల్ , రచ్చ నాగరాజు , వంశీ , నాగేశ్వరావు , జనసేన పార్టీ నాయకులు , వీర మహిళ విభాగ అధ్యక్షులు షేక్ హసీనా , విద్యార్థి విభాగ నాయకులు విజయ్ మరియు జన సైనికులు పాల్గొన్నారు .

# ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం వేడుకలు

**టేక్మాల్ ,మార్చి 08 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** టేక్మాల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బోయిని యాదయ్య టియుడబ్ల్యూజే ఐజేయు ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా అల్లాదుర్గ్ సిఐ రేణుక రెడ్డి హాజరయ్యారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని టేక్మాల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహంలో శనివారం మహిళా దినోత్సవం వేడుకలు టేక్మా ప్రెస్ క్లబ్ టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్లాదుర్గ్ సిఐ రేణుక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, పాఠశాల విద్యార్థులతో కలిసి మహిళా దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిఐ రేణుక రెడ్డి మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు.స్త్రీలు అన్ని రంగాల్లో రాణించాలని, విద్యార్థినులు ఇష్టంతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను చేరుకుంటారని అన్నారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చాలా గొప్ప పనిచేశారని, భారత రాజ్యాంగంలో మహిళలకు సమాన హక్కులు కల్పించారని అన్నారు. మహిళలందరూ పురుషులతో పోటీ పడుతూ అన్నిరంగాలలో ముందుకు సాగాలని సిఐ రేణుక పిలుపునిచ్చారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యాదయ్య, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఆనంద్ కుమార్, నవతెలంగాణ విలేకరి కంది భాగయ్య, కృష్ణ,నాయికోటి వెంకటేష్, అశోక్, రాములు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సాధికారత స్వాలంబన కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది

**- పాతాళం నుంచి ఆకాశ హద్దుల్లో మహిళా తమ ప్రతిభ చాటి చెప్పింది**

**- రాజకీయంగా, సామాజికంగా,వాణిజ్య పరంగా,వైద్య రంగంలో మహిళలు రాణిస్తున్నారు**








**హనుమకొండ, మార్చి 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహిళా సాధికారత కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.శనివారం రోజున అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండ జిల్లా మహిళలు,పిల్లలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయా మహిళా దినోత్సవం-2025 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళలు అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉండాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు.మహా లక్ష్మి పథకం ద్వారా మహిళకు ఉచిత బస్ సౌకర్యం కల్పించి ప్రతియేటా 1200 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు రవాణా శాఖకి మంజూరు చేస్తోందని తెలిపారు.మహిళ సాధికారత స్వాలంబనా ,స్వయంప్రతి ఉపాధి కోసం వడ్డీలేని రుణాలు,మహిళా శక్తి ద్వారా మహిళా సంఘాల ద్వారా వ్యాపార కార్యకలాపాలను నిర్వహిస్తున్నారని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ఉచిత సబ్సిడీ గ్యాస్ పథకానికి ?6,300 కోట్ల బడ్జెట్‌ను కేటాయించిందని,అర్హత కలిగిన నివాసితులకు సబ్సిడీ గ్యాస్ సిలిండర్లను అందించడం, వారి ఖర్చులను తగ్గించడం మరియు వారి మొత్తం జీవన నాణ్యతను పెంచడం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోంది అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ గృహనిర్మాణ పథకానికి గణనీయమైన బడ్జెట్‌ను కేటాయించింది. మొదటి దశకు బడ్జెట్ 3,000 కోట్లుగా నిర్ణయించబడిందని అయితే, ఈ పథకానికి మొత్తం బడ్జెట్ 22,000 కోట్లు, ఇది రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో 4.5 లక్షల ఇళ్లను నిర్మించడానికి ఉపయోగించబడుతుందని చెప్పారు.వరంగల్ జిల్లా రాణి రుద్రమా జిల్లా అని మహిళలకు పుట్టినిల్లుగా ఉందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత హనుమకొండ,వరంగల్,కాజీపేట లను ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి చేశామని తెలిపారు.అనంతరం వివిధ కళ, సాంస్కృతిక, వ్యాపార,ఉద్యోగ రంగాల్లో ఉత్తములుగా నిలిచిన మహిళలను ఈ సందర్భంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక వర్గ సభ్యులు ఈ వి శ్రీనివాస్ రావు,అడిషనల్ డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు,మెప్మా అధికారిని రజిత,హైమవతి, ఆర్ జె డి, కేయూ పాలకవర్గ సభ్యురాలు అనిత రెడ్డి మరియు కార్పొరేటర్ రావుల కోమల, డి డబ్ల్యు ఓ జయంతి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇందిర మహిళ శక్తి భవన శంకు స్థాపన పాల్గొన్న విప్ అడ్లూరి, ఎమ్మెల్యే డా.సంజయ్

**జగిత్యాల, మర్చి 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా కేంద్రంలో ధరూర్ క్యాంప్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆద్వర్యం లో అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా 5 కోట్లతో ఇందిరా మహిళ శక్తి జిల్లా సమాఖ్య భవనం నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్,ఎస్పీ అశోక్,అదనపు కలెక్టర్ బి ఎస్ లత, డి ఆర్ డి ఓ పీ.డి రఘువరన్, జిల్లా ఆర్ టి ఏ సభ్యులు కమటాల శ్రీనివాస్, ఆర్ డి ఓ మధుసుధన్, కమిషనర్ చిరంజీవి,మెప్మ ఏ ఓ శ్రీనివాస్, అధికారులు,ప్రజాప్రతినిధులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# ఎంజీఎంలో మహిళా ఉద్యోగుల సేవలు మరువలేనివి

- **అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి**
- **త్వరలో ఎంజీఎం అభివృద్ధి,మౌళిక వసతుల కల్పనకు మంత్రులతో కలిసి సమీక్ష చేస్తాం**
- **మహిళా ఉద్యోగులకు పనిభారం తగ్గించేందుకు చర్యలు తీసుకుంటా**







**హనుమకొండ, మార్చి 8(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎంజీఎం లో మహిళా ఉద్యోగాలు చేస్తే సేవ, దైవంతో సమానమని, వారి సేవలు మరువలేనివని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం మహాత్మాగాంధీ మెమోరియల్ దావఖానలో ఐఎన్టియుసి బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశ మందిరంలో ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే ఉత్తర తెలంగాణ ప్రాంతానికి ఆరోగ్య చికిత్సలో కీలక భూమిక పోషిస్తున్న ఎంజీఎం ఆసుపత్రిలో నిత్యం వస్తున్న రోగులకు వైద్య సేవలు అందిస్తున్న మహిళా డాక్టర్లకు,నర్సులకు,ఆయాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.రోగుల రక్షణలో మీరు అందిస్తున్న సేవ భగవంతుడికి చేస్తున్నారని కొనియాడారు.ఎమ్మెల్యే గెలిచిన తొలి నాళ్లలోనే వరంగల్ నగరంలో ప్రధానంగా మూడు ప్రధాన సమస్యలను మెరుగుపరచాలని నిర్ణయించుకున్నాని అందులో గ్రేటర్ వరంగల్ నగరపాలక సంస్థ,కాకతీయ విశ్వ విద్యాలయం,ఎంజీఎం ఆసుపత్రి అని పేర్కొన్నారు. ఇక్కడ పనిచేస్తున్న ఉద్యోగుల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అన్నారు.సగటు ఉద్యోగిగా మీరు మీ బాధ్యతల్ని సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. ప్రస్తుతానికి ఉద్యోగుల కోరత ఉందని నా దృష్టికి వచ్చిందని రానున్న కొద్ది రోజుల్లో జిల్లా మంత్రి కొండా సురేఖ,ఆరోగ్య శాఖ మంత్రి రాజనర్సింహతో,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి ఎంజీఎం అభివృద్ధికి నిధులు విడుదల,విధుల నిర్వహణకు కృషి చేస్తానని తెలిపారు.తెలుగు రాష్ట్రాలకే కాకుండా ఛత్తీస్గడ్,మహారాష్ట్ర ల నుంచి చికిత్స నిమిత్తం ఇక్కడికి రోగులు వస్తున్నారని తెలిపారు.సాయం కోరి వచ్చిన ప్రతి రోగిని తల్లి,తండ్రి,సోదరుడు అనే భావంతో మీరు పనిచేయాలని కోరారు.మీకున్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మహిళలను భూదేవిగా పోల్చుతారని అంతటి ఓర్పు నేర్పు ఉన్న మీరు ఎంజీఎం అభివృద్ధి,రోగుల రక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు.ఎన్నికల నియమావళి ముగిసిన తరుణంలో ఈ మధ్య కాలంలోనే ఎంజీఎం ఆసుపత్రి అభివృద్ధి, వైద్య సిబ్బంది నియామకం కోసం మంత్రులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహిస్తామని ఎమ్మెల్యే నాయిని తెలిపారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులతో కలిసి ఎమ్మెల్యే నాయిని కేక్ కట్ చేసి వారికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ సాంబశివరావు , ఐఎన్టియుసి జిల్లా చైర్మన్ బత్తిని సుదర్శన్ గౌడ్, ఆర్ఎంఓ డా.శ్రీనివాస్, డా.వెంకట్,ప్రేమలత,నర్సింగ్ సూపరింటెండెంట్ అర్పిని ఆనంద్,ఎంజీఎం బ్రాంచ్ అధ్యక్షులు శాంతి కుమారి,ప్రధాన కార్యదర్శి ప్రీతి సజని, కార్యనిర్వాహక అధ్యక్షులు సాల్మా కార్తీక్, సుజీవన్, తిరుమల ,సరళ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస రామానుజన్ కాన్సెప్ట్ స్కూల్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

- **మహిళామణులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన డాక్టర్ ముచ్చ అరుణ-రాజిరెడ్డి**













**హనుమకొండ, మార్చి 8(పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ మహానగర పరిధిలోని శ్రీనివాస రామానుజన్ కాన్సెప్ట్ స్కూల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, శనివారం పాఠశాలలోని విద్యార్థుల తల్లులను ఆహ్వానించి అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల కరెస్పాండెంట్ అరుణ-రాజిరెడ్డి, డైరెక్టర్ డాక్టర్ లయన్ ముచ్చ రాజి రెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన మహిళామణులందరికీ మొదటగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహిళా మణులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతుల ప్రధానం చేశారు. పాఠశాలలోని మహిళ ఉపాధ్యాయినీలకు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రామానుజన్ కాన్సెప్ట్ స్కూల్ కరెస్పాండెంట్ ముచ్చ అరుణ-రాజిరెడ్డి మాట్లాడుతూ.. ఏ స్త్రి దేనికన్నా తక్కువ కాద ని, ఆమె సృష్టికి మూలం, జీవం పోసే దైవం మరియు భగవంతుని అతిపెద్ద సృష్టి. మహిళా దినోత్సవం స్త్రీత్వాన్ని జరుపుకునే రోజు ఎక్కడైతే స్త్రి గౌరవం పొందుతుందో అక్కడే సకల దేవతలు కొలువై ఉంటారని అన్నారు. అదేవిధంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ముచ్చరాజి రెడ్డి మాట్లాడుతూ.. మహిళ ప్రవేశించని రంగం లేదని ప్రతి రంగంలో అనగా సాంఘిక, ఆర్థిక మరియు రాజకీయ రంగాల్లో విజయాలు సాధిస్తున్నారని ప్రస్తుత మన దేశ ప్రథమ పౌరురాలు కూడా ఒక మహిళ అని తెలియజేశారు. కుటుంబం కోసం త్యాగం చేసే మహిళ వెనుకబడినట్లు కాదని మనం ముందు ఉండడం కోసం వారు వెనక నడుస్తున్నారన్నారు. మహిళలను గౌరవించడం అంటే మన అమ్మకు మనం గౌరవం ఇస్తున్నట్లు అని మహిళా అంటే అన్నపూర్ణే కాదని మహిషాసుర మర్ధిని, మహిళా సహనం హిమాలయాల ఎత్తుతో సమానమని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినిలు, విద్యార్థులు, విద్యార్థుల తల్లులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## GMR క్రిస్టియన్ మైనారిటీ క్రికెట్ టోర్నమెంట్ - 2025

**- ముఖ్య అతిథిగా హాజరైన. ఎమ్ డి ఆర్ ఫౌండేషన్ కో ఫౌండర్ పృథ్వీరాజ్**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 8(పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు పట్టణంలో గల మైత్రి క్రికెట్ గ్రౌండ్ వద్ద ఘనంగా జరిగిన GMR క్రిస్టియన్ మైనారిటీ క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్య అతిథిగా ఎమ్ డి ఆర్ ఫౌండేషన్ కో ఫౌండర్ మాదిరి థ్వీరాజ్ హాజరై, క్రీడాకారులను ప్రోత్సహించారు. ఆటలో గెలుపోటములు సహజం, కానీ క్రీడాస్ఫూర్తి అనేది నిజమైన విజయాన్ని తెస్తుంది అని యువ క్రికెటర్లకు ప్రేరణనిచ్చారు.

## 62,63 డివిజన్లను అన్ని రంగాల్లో అభివృద్ధి

- **కాజీపేట పోలీస్ స్టేషన్ నుండి సోమిడీ బొడ్డురాయి వరకు రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం**
- **62,63వ డివిజన్ కార్పొరేటర్లు జక్కుల రమ-రవీందర్ యాదవ్, విజయ శ్రీ-సయ్యద్ రజాలి**





**హనుమకొండ, మార్చి 8 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సహకారంతో 62, 63 డివిజన్లను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తూ ముందుకు తీసుకెళుతున్నామని 62,63 డివిజన్ కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ సయ్యద్ రజాలి అన్నారు. శనివారం కాజీపేట మండలం 62, 63 డివిజన్ లో కార్పొరేటర్లు జక్కుల రమ-రవీందర్ యాదవ్, విజయ్ శ్రీ- సయ్యద్ రజాలి ఆధ్వర్యంలో కాజీపేట పోలీస్ స్టేషన్ నుండి సోమిడీ బొడ్డురాయి వరకు రోడ్డు వెడల్పు చేసే కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ.. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆశీస్సులతో కాజిపేట్ లో ఎన్నడు లేని విధంగా నిధులు కాజీపేట అభివృద్ధి కోసం ఎన్ని నిధులైన ఇస్తామని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగిందని, కాజీపేట ప్రజల చిరుకాల స్వప్నం కాజీపేట కాజీపేట చౌరస్తా సుందీకరణ కాజీపేట బస్ స్టేషన్ అతి త్వరలో పనులు ప్రారంభమవుతాయి ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నదునూరి కుమార్ స్వామి, మైనార్టీ నాయకులు తబ్బు, మైనార్టీ జనరల్ సెక్రెటరీ బిలాల్, 63వ డివిజన్ మైనార్టీ అధ్యక్షులు ఎండి బిలాల్ ఖురేషి, ఓజ్జ కర్ణాకర్, కుమార్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ దినోత్సవ స్ఫూర్తితో మహిళా హక్కుల కోసం పోరాటాల్లోకి రావాలి

- **ఐద్వా తొర్రూరు మండల కార్యదర్శి బొల్లం మమత**



**తొర్రూరు ప్రతినిధి,మార్చి 8(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండల కేంద్రంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.మహిళా దినోత్సవ స్ఫూర్తితో మహిళలందరూ మహిళా హక్కుల కోసం పోరాటాలలోకి రావాలని ప్రగతిశీల మహిళా సంఘం తొర్రూరు మండల కార్యదర్శి బొల్లం మమత పిలుపునిచ్చారు. శనివారం ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవ సభ మండల అధ్యక్షురాలు బోరా మనమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా బొల్లం మమత పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ మహిళా దినోత్సవం స్ఫూర్తితో మహిళలు పెద్ద ఎత్తున పోరాటంలోకి రావాలని పిలుపునిచ్చారు. స్త్రీ లేనిదే జననము లేదు, స్త్రీ లేనిదే గమనం లేదు, స్త్రీ లేనిదే సృష్టిలో జీవం లేదు, స్త్రీ లేనిదే అసలే సృష్టి లేదు. అలాంటి స్త్రీ నేటికీ సమానత్వాన్ని అందుకోలేక పోతుందిఅని అన్నారు. ఆమె పట్ల ఆదునిక యుగంలోనూ అడుగడుగున అవమానము వివక్ష కొనసాగుతున్నది. గృహిణి లేకుండా ఇల్లు నడవడం అసాధ్యం అయినప్పటికీ మహిళా తన ప్రాముఖ్యతను నిరూపించుకోవాల్సి వస్తుంది. చాలామంది మహిళలు ఇప్పటికీ పురుషుల నిర్ణయాలపైనే ఆధారపడవలసి ఉంది. 1910 నుండి అంటే 115 సంవత్సరాల నుండిమొదలైన అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా మహిళలు ప్రతి సంవత్సరం మార్చి 8న నిర్వహిస్తూ, మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై జరుగుతున్న పోరాటాల్లో పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం సనాతన ధర్మం పేరా మళ్లీమూడాచారాలను మూఢనమ్మకాలను. సతిసాగమనం,మనుధర్మ శాస్త్రం, వితంతు విధానం,బాల్య వ్యాహాల లాంటి శిరోగమన విధానాలను తీసుకురావాలని చూస్తుందని తీవ్రంగా విమర్శించారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి మహిళల మీద పెద్ద ఎత్తున దాడులు జరుగుతున్నాయని ముఖ్యంగా దళిత గిరిజన మహిళలపై డాక్టర్లు మేధావులు రచయితలపై అత్యాచారాలు దాడులు దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని వీటిని అరికట్టంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా విఫలం అయ్యాయని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల సరోజన, తిమ్మిడి రమ, బండి ఉమా, బోర ఏకాంత, చిట్ల పూలమ్మ, బాణాల ఉమా, ఎల్లమ్మ, పుష్ప, కవిత తదితరులు పాల్గొన్నారు.

# దేవాపూర్లో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం

- మహిళ అంటే ఒక వ్యక్తి కాదు మహాశక్తి అంటారు పెద్దలు
- దేవాపూరులో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి,మార్చి 8(పిసిడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా,కాసిపేట మండలం, దేవాపూర్ గ్రామపంచాయతీ ఆవరణ కమ్యూనిటీ హాల్లో సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మెరుగు పద్మ మాజీ ఎంపీటీసీ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.మహిళలందరము చైతన్యమై మొహమాట పడకుండా అన్ని రంగాలలో దూసుకుపోవాలని రాజకీయంగా ఎదిగి ఈ సమాజాన్ని మంచి మార్పు తీసుకురావాలని కోరారు. సామాజిక చైతన్య వేదిక ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపూ మాట్లాడుతూ 1910 సంవత్సరంలో జర్మనీ దేశంలో సోషలిస్ట్ నాయకురాలు కార్ల జెట్కిన్ నాయకత్వాన మహిళలకు శ్రమదోపిడి తగ్గించి ఎనిమిది గంటల పని దినం కల్పించి సమాన పనికి సమాన వేతనం కల్పించి ఓటు హక్కు కోసం ఎన్నో పోరాటాలు చేసి హక్కులు సాధించుకున్న రోజు... ఈ పోరాట స్ఫూర్తిని తీసుకొని నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని ఆర్థిక రాజకీయ సామాజిక రంగాలలో ముందుండాలని పిలుపునివ్వడం జరిగింది నేటి యువత మారక ద్రవ్యాలు చెడు వ్యసనాలు బానిసలై వారి బంగారు భవిష్యత్తుని నాశనం చేసుకుంటున్నారు. డ్రగ్స్ మత్తు పదార్థాలు వ్యతిరేకంగా మహిళలు పోరాటాలు చేయవలసిన అవసరము ఉంది.సామాజిక చైతన్య వేదిక ముఖ్య సలహాదారు మదివేని చిన్న భీమయ్య మాట్లాడుతూ మహిళలు లేనిదే ఈ సమాజం లేదు మహిళలు శక్తి స్వరూపులు ఎందరో మహిళ మేధావులు పోరాటాలు చరిత్రలు తెలుసుకొని హక్కుల సాధన కోసం ముందుండాలని ఉన్నారు. బోగే పోషణ భూ నిర్వాసితుల సంఘం మహిళలు రిజర్వేషన్ పోరాటాలు చేసి సట్టసభల్లో మహిళల సమస్యలపై గొంతు ఎత్తి మాట్లాడాలని అన్నారు.సామాజిక చైతన్య వేదిక కమిటీ సభ్యులు మహేష్ మాట్లాడుతూ మహిళలు కుటుంబ పనుల ఒత్తిడితో ఆరోగ్యాన్ని పట్టించుకోవడం లేదు మన ఆరోగ్యం కోసం రోజు యోగ ధ్యానం చేసి మానసిక ప్రశాంతత పొంది ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మహిళలను కోరారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ మహిళ కార్మికులకు మరియు ఐకెపి మహిళా సంఘాల వివో ల అధ్యక్షులకు సన్మానం చేయడం జరిగింది.సభ అధ్యక్షత కొమ్ముల రజిత,గోట్ల పద్మ,మేసినేని అర్చన, వరలక్ష్మి,కలవేని మేఘన,శ్రీజ.గ్రామపంచాయతీ సిబ్బంది వెంకటేష్ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొండ సురేఖను కలిసిన ప్రణవ్...

- త్వరలోనే ఇళ్ళందకుంట ఆలయ కమిటీ ఏర్పాటు
- హుజురాబాద్ లోని దేవాలయాల సమస్యలపై వినతి పత్రం అందజేత
- రాములోరి కళ్యాణానికి ఘనంగా ఏర్పాట్లు



**హుజూరాబాద్,మార్చ్08(పీసీడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ నియోజకవర్గంలో ఉన్న దేవాలయల అర్చకుల సమస్యలపై దేవాదాయ,ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖను శనివారం నాడు హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.ఈ సందర్భంగా అపర భద్రాద్రిగా పేరొందిన ఇళ్ళందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థాన కమిటీ త్వరలోనే ఏర్పాటు చేసి,బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేసి ఘనంగా నిర్వహిస్తామని మంత్రికి తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తుందని,దాంట్లో భాగంగా హుజురాబాద్ నియోజకవర్గ దేవాలయాల సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు ప్రణవ్ తెలిపారు.

# వివక్ష, భయం లేన నవ సమాజంకై ఉద్యమిద్దాం

**గార్ల, మార్చి 8(పిసిడబ్ల్యూ న్యూస్):** స్వేచ్ఛ ,వివక్షత, భయం లేని నవ సమాజ స్థాపనకై మహిళలు అందరూ ఉద్యమించాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవిత, అలవాల సత్యవతి లు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక మంగపతి రావు భవనంలో భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో మల్లెల నాగమణి అధ్యక్షతన శనివారం నిర్వహించిన వేడుకలలో వారు మాట్లాడారు. నేటి ఆధునిక యుగంలో మహిళలు అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వతంత్రాల వెనుక ఎందరో మహిళ అమరవీరుల త్యాగాలు దాగి ఉన్నాయని అన్నారు. ప్రపంచంలో ఏ పోరాటం అయిన మహిళల భాగస్వామ్యం తోనే విజయం సాధించాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు.మహిళల తమ శక్తి తో తెచ్చుకున్న స్ఫూర్తినిచ్చే రోజని చెప్పారు.అమెరికన్ సోషలిస్ట్ పార్టీ మొదటగా మహిళ ఉద్యమ స్ఫూర్తిని చాటేలా మార్చి 28 న మొదటి మహిళ దినోత్సవం గా ప్రకటించగా,ఇప్పుడు జరుపుకుంటున్న మహిళ దినోత్సవాన్ని మార్చి 8 వ తేదీని కోపెన్ హేగెన్ లో క్లారా జెట్కిన్ ప్రాతిపదించగా 100 దేశాలు అమోదించాయన్నారు. 1911 లో మార్చి 25న న్యూయార్క్ నగరంలో ట్రాయంగిల్ అగ్ని ప్రమాదం గా ప్రసిద్ధమైన అక్కడ బట్టల మిల్లులో జరిగిన భారీ అగ్ని ప్రమాదం లో 146 మంది వీరిలో 143 మహిళ కార్మికులు తమ ప్రాణాలు కోల్పోయారని చెప్పారు.ఆధునిక మహిళలు అన్ని రంగాలలో దూసుకపోతుంటే, మరో వైపు అనేక మంది మహిళలు ఆ భద్రత భావంతో గడుపుతున్నారని, మద్యం,డ్రగ్స్ తో మహిళలపై పెరిగిపోతున్నాయని అందోళన వ్యక్తం చేశారు.నాటి పోరాటయోధురాళ్లను స్ఫూర్తిగా తీసుకొని మహిళలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మేకల లీలమ్మా ను శాలువా తో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి రమా, కె.సుజాత,వి.ఈశ్వరమ్మ, నీలా,బుజ్జి, నాగమణి,బి లక్ష్మి,హైమా,పద్మ,బి.కమలా, దుర్గా,ఉషా,శ్రీ లక్ష్మి, వెంకటమ్మ తదితరులు ఉన్నారు.



# అగ్రవర్ణాలు లబ్ది పొందేందుకే మహిళ బిల్లు

- స్త్రీలంతా సమ్మక్క సారాలమ్మ, చాకలి ఐలమ్మలు కావాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్



**హనుమకొండ, మార్చి 8 (పీసీడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ వడ్డేపల్లి... కేంద్రములోని బీజేపీ ప్రభుత్వం మహిళలకు 33% శాతం బిల్లు అగ్రవర్ణాలు లబ్ది పొందేందుకే తీసుకవచ్చారని, పటేళ్ల స్థానములో... పటేల్ అమ్మలు, దొరల స్థానంలో దొరసానమ్మలను చట్టసభల్లో తీసుకువచ్చేందుకు ప్రధాని మోడి సిద్ధం అయ్యారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. వడ్డేపల్లి రోడ్ కనుకదుర్గ కాలనీ లో ఓ ప్రవైట్ వేడుక మందిరములో బీసీ మహిళ సంఘం రాష్ట్ర కార్యానిర్వాహక అధ్యక్షురాలు మాధం పద్మజాదేవి అధ్యక్షతన శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. మొదట చదువుల తల్లి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. స్త్రీ లేనిది సృష్టి లేదని.. ఏ రంగంలోనైనా స్త్రీలు ముందు వరుసలో ఉన్నారని చెప్పారు. 78 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో నేటి వరకు రాష్ట్రంలో 8 మంది మాత్రమే బీసీ మహిళ ఎమ్మెల్యేలు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 5% శాతం లేని అగ్రవర్ణ మహిళలు 58 మంది ఎమ్మెల్యేలుగా ఎన్నికైనట్లు చెప్పారు. మహిళా సాధికారత సాధించాలంటే మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళ సబ్ కోట పెట్టాలని, ఉద్యమానికి మహిళలంతా సమ్మక్క సారాలమ్మ, రాణి రుద్రమదేవిలు, చాకలి ఐలమ్మగా తయారు కావాలని పిలుపునిచ్చారు. కులాల వారిగా సంఘటితమైనప్పుడే బీసీ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతారని చెప్పారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ మాట్లాడుతూ.. మహిళలు ఎంచుకున్న రంగాలలో రాణించాలని సూచించారు, మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని కొనియాడారు. విద్యతోనే మహిళా సాధికారిక సాధ్యమని సృష్టించేశారు. బీసీ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మణి మంజరీ మాట్లాడుతు మహిళలంతా సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకునని సమాజంలో రాణించాలని సూచించారు. మహిళలంతా ఆర్థికంగా, బలంగా మారడంతో సామజిక, రాజకీయ రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుతారు అని అన్నారు. అనంతరం వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన మహిళలకు శాలువా, మెమొంటోతో అతిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి నాయిని నీలిమ, బీజేపి కార్పొరేటర్ గుజ్జుల వసంత,బీసీ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మలా శోభారాణి, బీసీ మహిళా సంక్షేమ సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు మాడిశెట్టి అరుంధతి, బీసీ మహిళా రాష్ట్ర, జిల్లా నాయకురాలు సమత, సంధ్య, తార, గుంటి స్వప్న, సుశీల పూజిత, మానస, ప్రమోద బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కాసగాని అశోక్, అరేగంటి నాగరాజు, చిర్ర సుమన్, పంజాల జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# వాణీ విద్యానికేతన్ హైస్కూల్లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




**వరంగల్,మార్చి 8 (పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ ఎస్ ఆర్ ఆర్ తోటలో గల వాణీ విద్యా నికేతన్ హైస్కూల్ లో ప్రిన్సిపాల్ స్వరూప ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ స్వరూప మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామంలో ఝాన్సి లక్ష్మి బాయి నిజాం రాజాకారుల ఉద్యమంలో చాకలి అయిలమ్మ కాకతీయులతో సమ్మక్క సారలమ్మ లు వీరోచితంగా పోరాడిన చరిత్ర మనందరికీ తెలిసిందే, తెలంగాణ ఉద్యమంలో మహిళలు వంటా వార్పు బతుకమ్మ లతో పోరాటం చేసి రాష్ట్రం సాధించుకున్నారనీ అన్నారు. మహిళలకు చట్ట సభలలో సరియైన గుర్తింపు రావడం లేదు దేశం లో 50 శాతం పైగా జనాభా కలిగిన ఉన్నాం మన జనాభా దామాషా ప్రకారం చట్ట సభలలో ప్రాతినిధ్యం కోసం పోరాడుదాం మన వాటా సాధించు కుందామ్ అని వాణీ విద్యా నికేతన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ స్వరూప తెలిపారు. ముఖ్య అతిథులుగా 32 వ డివిషన్ కార్పొరేట్ పల్లం పద్మ, 33 వ డివిజన్ కార్పొరేటర్ అరుణ, వాణీ విద్యా నికేతన్ ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చునూరులో ఎమ్మెల్యే దంపతులు బిజీ బీజీ...

- పలు సీసీ రోడ్లకు భూమిపూజ...




**మానకొండూర్,మార్చ్08 (పీసీడబ్ల్యూ న్యూస్):** మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం స్వగ్రామం పచ్చునూరులో సతీమణి డాక్టర్ అనురాధతో కలిసి బిజీబిజీగా గడిపారు. పచ్చునూరుకు విచ్చేసిన ఎమ్మెల్యే దంపతులతోపాటు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డికి గ్రామస్తులు డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. ముఖ్యంగా మహిళలు బతుకమ్మలతో స్వాగతం పలికి హారతులిచ్చారు. వివిధ పథకాల కింద కోటి 38 లక్షల రూపాయల వ్యయంతో గ్రామంలో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు సుడా చైర్మన్ తో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భూమి పూజలు చేశారు. తొలుత యాదవ్ నగర్ లో నిర్మించిన సీసీ రోడ్డు కు సంబంధించి శిలాఫలాకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ఎస్సీ కాలనీ, బీసీ కాలనీల్లో నిర్మించతలపెట్టిన సీసీ రోడ్డు పనుకు, అలాగే సెంట్రల్ లైటింగ్ పనులకు భూమిపూజ చేశారు.కేక్ కట్ చేసిన డాక్టర్ అనూరాధ,అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం పచ్చూనూరు గ్రామంలోని మహిళా సంఘం భవన్ లో ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ కవ్వంపల్లి అనురాధ కేక్ కట్ చేసి మహిళలకు తినిపించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యురాలు రొంటాల జమునా లక్ష్మారెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దూలం దేవేంద్రతోపాటు మహిళా సంఘం కార్యకర్తలు పాల్గొన్నారు.



# 16న ముఖ్యమంత్రి పర్యటనను ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి

- 800 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న సీఎం- అధికారులందరూ సమన్వయంతో ప్రణాళిక బద్ధంగా పనిచేయాలి
- 40 వేల మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు

**హనుమకొండ, మార్చి 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేయనున్న అభివృద్ధి పనులకు సంబంధించిన ఏర్పాట్లను ప్రతిష్టాత్మకంగా తీసుకొని అధికారులు త్వరితగతిన పూర్తి చేయాలని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారులను ఆదేశించారు.ఈ నెల 16న స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనమ్మ అభివృద్ధి పనులకు సంబంధించిన ఏర్పాట్లను జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్మించనున్న వంద పడకల ఆసుపత్రి నిర్మాణ స్థలాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఆస్పత్రి నిర్మాణానికి సంబంధించిన భవన రూపకల్పన, రోడ్లు, పార్కింగ్, డ్రైనేజీ, మార్చురీ ఏర్పాటు వంటి పనులపై అధికారులతో చర్చించి సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం పల్లగుట్ట క్రాస్ రోడ్ లోని సోషల్ వెల్ఫేర్ పాఠశాల నందు డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. అలాగే ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజన్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణానికి సంబంధించిన పనులను పరిశీలించారు. తదనంతరం నియోజకవర్గ కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా కలెక్టర్ అడిషనల్ డిజిటల్ కలెక్టర్ ఆర్డీవోలు పోలీస్ ఉన్నతాధికారులు వివిధ శాఖలకు సంబంధించిన జిల్లాస్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టేషన్గనుకు నియోజకవర్గం లో అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రి గారు వస్తున్న నేపథ్యంలో ఎక్కడ ఏ విధమైన లోటుపాట్లు లేకుండా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని తెలిపారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణానికి, డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి, ఇంటిగ్రేటెడ్ ట్రెడిషనల్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణానికి, గణపూర్ నుండి నవాబ్ పేట మెయిన్ కెనాల్ సిసి లైనింగ్ నిర్మాణానికి, ఎన్పీడీసీఎల్ డివిజనల్ ఆఫీసు నిర్మాణానికి, రాయగూడెం సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం మరియు సాగరం పుర్చపల్లి కొండపూర్ పతే షాపూర్ సబ్ స్టేషన్ లకు, పంచాయతీరాజ్ కూడా ట్రైబల్ వెల్ఫేర్ శాఖలకు సంబంధించిన రోడ్లు, బంజారా భవన్, ఆయిల్ సీడ్ సేకరణ కేంద్రం శంకుస్థాపన చేయడంతో పాటు స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీని లాంఛనంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను, అనుమతులను ఆయా శాఖల అధికారులు త్వరితగతిన పూర్తి చేసి శంకుస్థాపన చేసిన వెంటనే పనులు ప్రారంభించే విధంగా ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. ఎక్కడా కూడా ఇబ్బందులు లేకుండా అందరూ సమన్వయంతో సమిష్టిగా పనిచేయాలని తెలిపారు. వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



**హనుమకొండ, మార్చి 8(పిసిడబ్ల్యూ న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని, శనివారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ముందుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య జ్యోతి వెలిగించారు. అనంతరం వివిధ విభాగాలలో ప్రతిభ కనబరిచిన మహిళా మణులను ఘనంగా సన్మానించారు.





## సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ స్థలాన్ని ఖరారు చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**- జిల్లా కలెక్టర్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే**

**హనుమకొండ, మార్చి 8(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈనెల 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గ పర్యటన నేపథ్యంలో ఏర్పాటు చేయనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రం శివునిపల్లి పాలకుర్తి రోడ్డు లోని ఖాళీ స్థలాన్ని జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సభ ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను అధికారులతో చర్చించారు. సుమారు 40 వేల మందితో ఏర్పాటు చేయనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి జిల్లా అధికారులు నియోజకవర్గ నాయకులు ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలని తెలిపారు. సభా స్థలంలో డయాస్ ఏర్పాటు, సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వివిఐపీ పార్కింగ్ సంబంధించి ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. సభకు వచ్చే వాహనాలు పార్కింగ్ కోసం పార్కింగ్ స్థలాలు ఎంపిక చేసి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఘన స్వాగతం పలకాలని అన్నారు. ఎందుకు అన్ని శాఖల అధికారులు తమ పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కంగారో కిడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో.. ఘనంగా ANNUAL CONCERT-2025 వేడుకలు




**హనుమకొండ, మార్చి 8(పిసిడబ్ల్యూ న్యూస్):** కంగారో కిడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో.. ఘనంగా ANNUAL CONCERT-2025 వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి-నీలిమారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని, ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కంగారో కిడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు వన్యప్రాణుల వేషాధారణల తో తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించారు. విద్యార్థులంతా జంతువులను తలపించే వేషధారణతో ఈ పోటీలో పాల్గొని చూపరులను ఆకట్టుకున్నారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ నక్క శ్రీరామ్ మాట్లాడుతూ.. కంగారో కిడ్స్- ఇంటర్నేషనల్ స్కూల్ 3వ వార్షికోత్సవం పురస్కరించుకొని, అంబేద్కర్ భవన్ లో అన్యువల్ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, వారి సతీమణి నీలిమారెడ్డి హాజరై అన్యువల్ వేడుకలను ప్రారంభించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంగారో కిడ్స్-నేషనల్ స్కూల్ అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మహిళా దినోత్సవం

**చిట్యాల, మార్చి 8 (పీసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రములోని చిట్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాట్రేవుల ఐలన్న ఆధ్వర్యంలో ప్రపంచ మహిళ దినోత్సవ సందర్భంగా మహిళలందరికీ సన్మాన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిఐ మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ పురుషులతో సమానంగా స్త్రీలు కూడా అత్యున్నత శిఖరాలను అధిరోహిస్తున్నారని వారి పైన వివక్షత చూపొద్దని పేర్కొన్నారు అన్ని రంగాల్లో ముందంజలో ఉంటూ వారు కూడా సమాజంలో మీరు ప్రఖ్యాతులు సంపాదించిన వారందరూ వీరవనితలు ఉన్నారని పేర్కొన్నారు తదనంతరం తిరుమలాపురం గ్రామానికి చెందిన దాసరపు నరేష్ రచించిన ..మహిళ జగతికి నీవే ఆధారం.. అనే సిడి ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గాయని గాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట

**● నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ ● బాలింతలకు, రోగులకు, ఆశ వర్కర్లకు పండ్ల పంపిణీ**

**పరకాల, మార్చి 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు అన్ని రంగాలలో పెద్దపీట వేస్తూ ఆర్థికంగా అభివృద్ధి చేస్తున్నారని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మరియు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహిళా ఆడబిడ్డలకు శుభాకాంక్షలు తెలుపుతూ పరకాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలకు, రోగులకు,ఆశా వర్కర్లకు పండ్లు పంపిణీ చేసారు. అనంతరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ మన తెలంగాణ గడ్డమీద ఎందరో మహిళామణులు రాణి రుద్రమదేవి,చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం వంటి హేమాహేమీలు నడిచిన నేల ఇది అని కొనియాడారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఇందిరా







మహిళా శక్తి పథకం ద్వారా 17 రకాల వ్యాపారాలను గుర్తించి మహిళల సంఘాలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ,గృహ లక్ష్మి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, దేశవ్యాప్తంగా గ్యాస్ ధర 1200 ఉంటే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు 500 కే గ్యాస్ సిలిండర్ అందిస్తుందని అన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు పెట్రోల్ బంకులను,ఆర్టీసీ బస్సులను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలందరికీ సోదరుడిగా అండగా ఉంటూ ప్రజాపాలన అందిస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్యామ్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు మచ్చ రాజేష్,ప్రధాన ప్రధానకార్యదర్శులు అల్లం శ్రీరామ్,కె. శ్రావణ్,కె.రాజు, పరకాల మండల అధ్యక్షుడు దొమ్మటి కృష్ణకాంత్, నడికుడా మండల అధ్యక్షుడు అప్పం కుమారస్వామి,ఆత్మకూర్ మండల అధ్యక్షుడు తనుగుల సందీప్, మండల ఉపాధ్యక్షులు సిలువేరు రాఘవ,దొగ్గేల వినయ్, ప్రధానకార్యదర్శి,కార్యదర్శి సిలువేరు వెంకటేష్,యూత్ కాంగ్రెస్ నాయకులు మచ్చ సుమన్,బొచ్చు జెమిని,మర్రి క్రాంతి,మంద వెంకటేష్,గాజుల నాగరాజు, సిలువేరు భాను, సాయి తదితరులు పాల్గొన్నారు.

# తూనికి ఆకు కాంట్రాక్టర్ల వల్ల అడవికి ముప్పు

**● రవ్వంత నిప్పుతో విలువైన అటవి సంపదకు నష్టం**

**● అడవిలో నిప్పును ఆర్పేందుకు ప్రత్యేక నిఘా పెట్టాం..**

**● బయ్యారం ఎఫ్.ఆర్.ఓ సువర్చల**

**బయ్యారం,మార్చి 8(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలో తునికాకు సేకరణ లో భాగంగా బయ్యారం ఫారెస్ట్ రేంజ్ పరిధిలో ఏజెన్సీ గ్రామాలలో ఫిబ్రవరి,మార్చి నెలలో తునికాకు టెండర్ నిర్వాహకులు తమ,తమ టెండర్లను చేజెక్కించుకొని, ఆయా ప్రాంతాలలో కొంతమందిని ప్రోత్సహిస్తూ, అనైతికంగా అడవిలో నిప్పును రాజేసి విలువైన అటవి సంపదకు ముప్పు కలిగిస్తున్నారని అటవి సంరక్షణ సామాజిక వేత్తలు పలువురు ఆరోపిస్తున్నారు. అడవిలో నిప్పు పడిందంటే దానిని నిరోధించేందుకు, డిఆర్ఓలు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు,ఫారెస్ట్ వాచర్లు ఎప్పటికప్పుడు అడవిలో మానిటరింగ్ చేస్తూ ప్రమాదాలను నివారిస్తున్నా బయ్యారం ఫారెస్ట్ రేంజ్ పరిధిలో సుమారుగా 30 నుంచి 60 కిలోమీటర్ల మేర రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతం ఉండటంతో ఎక్కడ ఏ మూలన అగ్నిప్రమాదం జరిగినా సమాచారం తెలుసుకొని ప్రమాదాలను అరికట్ట వలసిన అధికారులకు తలకు మించిన భారంలా మారుతుందని వేసవి వచ్చిందంటే అడవిలో చెట్లు ఆకులు రాలి ఉండటంతో చిన్న నిప్పురవ్వ పడ్డ పెద్ద ఎత్తున మంటలు చెలరేగి అడవికి ముప్పును పలువురు కలిగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.మండలంలోని గట్టు ముసలమ్మ,పెద్దగుట్ట,వినోభ నగర్,బాలాజీ పేట,కాంచన పల్లి, నగరం బీట్ పరిధిలో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా చోటు చేసుకున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. కొంతమంది అనుమతి లేకుండా పశువులను,మేకలను మేత కోసం తరలిస్తూ నిప్పు






పెడుతున్నారని,దీని వెనుక తులికాకు టెండర్ నిర్వాకుల హస్తం ఉందని వారిచ్చే కొద్దిపాటి కాసులకు కక్కుర్తి పడి అడవికి ముప్పు కలిగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.**బయ్యారం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సువర్చల వివరణ:** దీనిపై బయ్యారం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సువర్చలను వివరణ కోరగా జనవరి,ఫిబ్రవరి మాసాలలో అడవిని రక్షించేం దుకు ప్రజలలో స్థానికులలో అనేక చైతన్య కార్యక్రమాలు నిర్వహి స్తున్న కొందరు ఆకతాయిల వలన అడవి ప్రాంతాలలో నిప్పు పెడుతున్నారని తెలిపారు అడవిని సంరక్షించుకోవడం మనందరి బాధ్యతని అటవీ సంపద,అడవి జంతువులు నాశనమైతే మానవా ళికి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని, అటవీ ప్రాంతంలో గుట్టలలో తునికి ఆకు,ఇతర పోడు కోసం ఎవరు నిప్పు పెట్టవద్దని తెలిపారు.అడవిలో ఒక సారి నిప్పు అంటుకుంటే దాని నిరోధిం చేందుకు అహర్నిశలు మండు వేసవిలో ఇబ్బంది గా మారు తుంది.**మహబూబాబాద్ జిల్లా డిఎఫ్ ఓ విశాల్ వివరణ:** దీనిపై మహబూబాబాద్ జిల్లా డిఎఫ్ఓ విశాల్ తునికాకు టెండర్ నిర్వాహ కుల అటవీ ప్రాంతంలో నిప్పును



ప్రోత్సహిస్తే అట్టి వారిని గుర్తించి అడవి హక్కుల పరిరక్షణ చర్యలు చట్టరీత్యా తీసుకోవాలని తెలిపిన ట్లు, టెండర్ క్యాన్సిల్ చేసి చర్యలు తీసుకోనున్నట్లు ఎఫ్.ఆర్.ఓ తెలిపారు.

## పరకాల పోలీస్ స్టేషన్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..

**● మహిళా పోలీసు ఉద్యోగులను సన్మానించిన సిఐ క్రాంతి కుమార్**



**పరకాల, మార్చి 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని, శనివారం పరకాల పోలీస్ స్టేషన్ లో మహిళా దినోత్సవ వేడుకలను కేక్ కటింగ్ చేసి ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా మహిళా పోలీసు ఉద్యోగులను సిఐ క్రాంతి కుమార్ శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సిఐ క్రాంతికుమార్ మాట్లాడుతూ..మహిళా పోలీసులు పోలీస్ శాఖలో కీలక భూమిక పోషిస్తూ, సమాజంలో శాంతి, భద్రత కోసం అహర్నిశలు ఇంటి,ఉద్యోగ సమర్ధవంతంగా శ్రమిస్తున్నారు, బాధ్యతలను, నిర్వహిస్తూ సమాజానికి గొప్ప ఉదాహరణగా నిలుస్తున్నారని,సృష్టికి మూలం, అవనిలో సగం.. ఆకాశంలో సగం, అవకాశాల్లో సగం.. ఇలా 'ఆమె' కోసం ఎన్ని చెప్పినా, ఎంత చెప్పుకున్నా తక్కువే. ఆ రంగం.. ఈ రంగమన్న తేడా లేదు. పురుషులు చేసే ప్రతి పనినీ సమర్థంగా చేయగలిగే స్థాయికి చేరుకుంది నేటి ఆధునిక మహిళ. 'సమానత్వమన్న' పదానికి అర్థం చెబుతోంది. తన శక్తి అపరిమితం.. తన సహనం, తెగువ అనితర సాధ్యం. మధ్య మధ్యలో ఎక్కడో రాబందులు.. తన ఉనికికి అడొస్తున్నా, తన భవితను చిదిమేస్తున్నా.. వెరవక, వెనకడుగు వేయక.. ధైర్యంగా ముందడుగు వేస్తోంది..నేటి మన ధైర్య లక్ష్మి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కొంతమంది వనితల విజయగాథలు, వివిధ రంగాల పురోగతిలోవెన్నె ముఖ గా నిలుస్తున్నారని కొనియాడారు. మహిళా పోలీసులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# నీ కష్టంలో మేముంటాం

**● టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి ● జర్నలిస్ట్ తిరుపతిరావుకు టీజేఎఫ్ భరోసా**



**ఖమ్మం, మార్చి 8 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న టీయూడబ్ల్యూజే కుటుంబ సభ్యుడు పేరబోయిన తిరుపతిరావును జిల్లా యూనియన్ ప్రతినిధులు శనివారం పరామర్శించారు. తిరుపతిరావు బాధపడకు నీ కష్టంలో మేముంటామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, టీఎస్ చక్రవర్తి, యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు వెన్నెబోయిన సాంబశివరావుతో పాటు జిల్లా యూనియన్ నాయకులు అడపాల నాగేందర్, ఉదయ్, మందుల ఉపేందర్ భరోసా ఇచ్చారు. తిరుపతిరావు ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్ తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఆపరేషన్ విధానము, అయ్యే ఖర్చు ఇతర అంశాలపై వాకబ్ చేశారు. రెండు కిడ్నీలలోనూ రాళ్లు ఉన్నాయని ఆపరేషన్ తప్పనిసరి అని వైద్యుల బృందం తెలియజేసింది. చికిత్స ఖర్చుతో కూడుకున్నది కావడంతో తిరుపతిరావు కష్టాలను పంచుకునేందుకు జర్నలిస్టుల బృందం ముందుకొచ్చింది. తిరుపతిరావు పూర్తిగా కోలుకునేంతవరకు అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. తిరుపతిరావు ఆరోగ్య పరిస్థితిపై రాష్ట్ర యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు అల్లం నారాయణ సార్ దృష్టికి తీసుకెళ్లగా వైద్య ఖర్చులు భరిస్తామని పూర్తిగా కోలుకునే వరకు అండగా ఉండాలని, అవసరమైతే రాష్ట్ర యూనియన్ కూడా తిరుపతిరావుకి అండగా ఉంటుందని అభయమించారు. తక్షణ సహాయంగా తిరుపతిరావు 20వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, బిక్కి గోపి, శ్రీదర్ శర్మ, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీషా అశోక్, ముత్యాల కోటేశ్వరరావు, మూల జీవన్ రెడ్డి, పానకాలరావు, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, నరేష్, నల్లమోతు శ్రీనివాస్, తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి మహిళలకు వరం

- సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్. సిటీజేన్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం. 26 మంది విశిష్ట మహిళలకు పురస్కారాలు



**జగిత్యాల, మర్చి 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రం లో కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం మహిళలకు వరంలా కార్యక్రమాలను చేపట్టడం హర్షనీయమని, అలాగే మహిళలకు పూర్తి భద్రత కల్పించేలా చట్టాలను మార్చాలని, మగవారితో సమానంగా ప్రతి అవకాశం మహిళకు దక్కేలా చూడాలని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. శనివారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో శ్రావణి సాంస్కృతిక సంస్థ సహకారంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశిష్ట న్యాయవాదులు పి.లావణ్య, డి.రమ్యకృష్ణలను, మహిళా సంఘాల నేతలు కస్తూరి శ్రీమంజరి, గంగం జలజ, బైరి రాధలను, సోషల్ వర్కర్ జే.సుమలతను, అంగన్వాడీ టీచర్లు విజయలక్ష్మి, శారద, నాగమణి, రెవెన్యూ ఉద్యోగిని రాణి తోపాటు 26 మంది వివిధ రంగాలకు చెందిన విశిష్ట మహిళలను మహిళా రత్న పురస్కారాల్తో హరి ఆశోక్ కుమార్, రిటైర్డ్ తహశీల్దార్ పి.హన్మంత్ రెడ్డి,వ్యవసాయ అధికారి డి.విఠల్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ ఈ 2025 ఏడాది ఆక్సీలరేట్ ఆక్షన్ అనే ఓ కొత్త థీమ్ తో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయం తో అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు జరుపుకుంటున్నామన్నారు. న్యాయ వాదులు లావణ్య, రమ్యకృష్ణ లు వివిధ మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి, శ్రావణి సంస్థ అధ్యక్షుడు దిండిగాల విఠల్, బీ.సీ.మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గంగం జలజ, సీనియర్ సిటీజేన్స్ జగిత్యాల మండల అధ్యక్షురాలు బైరి రాధ,న్యాయవాదులు పి.లావణ్య, దారం రమ్యకృష్ణ, నక్క ఇంద్రయ్య, యాకూబ్ హుస్సేన్, రెవెన్యూ, మహిళా శిశు సంక్షేమ పెన్షనర్స్, సీనియర్ సిటీజేన్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# విగ్రహాల ముసుగులు తొలగించాలి... లేకుంటే మార్చి 10 నుండి రిలే నిరాహార దీక్షలు: తిమ్మాపూర్ జేఏసి కమిటీ



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి మార్చి 08(పీసీడబ్ల్యు న్యూస్):** తిమ్మాపూర్ మండల కేంద్రం లోని ఆర్ టీసి బస్టాండ్ ముందర రెండేళ్ల క్రితం ఏర్పాటు చేసిన అంబేద్కర్ మరియు జగ్జీవన్ రాం విగ్రహాలకున్నటివంటి ముసుగులు తొలగించి వెంటనే ఆవిష్కరణ చేయాలని కోరుతూ తిమ్మాపూర్ తహసీల్దార్ కార్యాలయం పక్కన ఈనెల 10 నుండి రిలే నిరాహార దీక్షలు చేయనున్నట్లు జేఏసి కన్వీనర్ లు శనివారం జరిగిన సమావేశం లో పేర్కొన్నారు.గత రెండేళ్ల క్రితం ఏర్పాటు చేసిన మహనీయుల విగ్రహాల విషయం లో అప్పటి ప్రభుత్వం, ఉన్నతాధికారుల మధ్య ఏర్పడ్డ సమాచారలోపం తో విగ్రహాలు ఆవిష్కరణ కు నోచుకోకుండా ఉన్నాయని జేఏసి కన్వీనర్ ల సమావేశం లో ఆవేదన వ్యక్తం చేసారు. ఆవిష్కరణ విషయం లో బేషజాలకు పోకుండా ఆవిష్కరణ కు అవకాశం ఇచ్చేలా చూడాలని, ఈ విషయలో మండలం లోని అన్నీ రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. మార్చి 10 నుండి జరిగే రిలే నిరాహార దీక్షలకు భాద్యత కలిగిన పౌరులందరూ పాల్గొనవచ్చని పేర్కొన్నారు.స్థల పరిశీలన కూడా చేసినట్లు పేర్కొన్నారు. ఇట్టి రిలే దీక్షలకు అనుమతివ్వాలని కోరుతూ స్థానిక సిఐ స్వామి కి తెలిపి,ఎస్ఐ వివేక్ కు వినతిపత్రం ఇచ్చామని, అలాగే తహసీల్దార్ విజయ్ కుమార్ కు ఫోన్ ద్వారా సమాచారం తెలిపినట్లు జేఏసి కన్వీనర్ లు దుంద్ర రాజయ్య, మాతంగి శంకర్, సుగుర్తి జగదీశ్వరాచారి, వంతడుపుల సంపత్ తెలిపారు.ఈ సమావేశం లో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మండల గౌరవ అధ్యక్షులు కనకం రాములు,ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు పార్నంది జలపతి,ఎంఆర్పిఎస్ అధ్యక్షులు అలువాల సంపత్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సముద్రాల లక్ష్మణ్,బిసి యువజన సంఘం మండల నాయకులు పొన్నం అనిల్,తాటిపల్లి సంపత్, చిలుకూరి రవి, అలువాల అనిల్,సముద్రాల శ్రీనివాస్, ఎనగందుల అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హనుమకొండ, మార్చి 8(పిసిడబ్ల్యూ న్యూస్):** అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శనివారం పర్వతగిరి మండల పరిధిలోని జమాలపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళకు ముగ్గుపోసి,భూమిపూజ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.తొలుత ఎమ్మెల్యే నాగరాజు కి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళ దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ని అధికారులను మహిళలను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదలందరికీ సొంతింటి కల నెరవేర్చేందుకు ఇళ్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను అందజేయాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి సంక్షేమథకాలు అందిస్తున్నామని అన్నారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం లబ్ధిదారులకు రూ.5 లక్షల వరకు ఆర్థిక సహాయం అందనుంది అని,ఈ నిధులను నాలుగు విడతల్లో ప్రభుత్వం అకౌంట్లో జమ చేస్తామని అన్నారు.ఇంటి నిర్మాణం స్థలం కలిగి ఉన్న కుటుంబాలకు మొదటి విడతలో అందజేస్తామన్నారు. ప్రాధాన్యత క్రమంలో అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. సొంతింటి కల సహకారం కోసం ప్రజలు పదేళ్లుగా ఎదురు చూశారని, ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల ఇళ్ల నిర్మాణానికి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని ఇండ్ల కోసం ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జడ్పీ సీఈఓ, అధికారులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ జెడ్పి చైర్ పర్సన్ దావా వసంత ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవిత చిత్ర పటానికి పాలాభిషేకం



**జగిత్యాల, మర్చి 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ఖ్యాతిని, తెలంగాణ సంప్రదాయాన్ని, బతుకమ్మ పండుగని ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకువచ్చిన మరియు బీసీ రిజర్వేషన్ల కోసం ఉద్యమిస్తు, మహిళల హక్కుల కోసం పోరాటం చేస్తున్న కల్వకుంట్ల కవితక్క కి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, బహుజన బంధు, మహిళా స్ఫూర్తి ప్రదాత అయినటువంటి కేసీఆర్ కి,కల్వకుంట్ల కవితక్క కి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా మణులతో కలిసి జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గ్రామంలో కవిత చిత్రపటానికి పాలాభిషేకం చేసిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. కెసిఆర్ నాయకత్వంలో మళ్లీ కవిత వస్తేనే మహిళల్లో ఉంటుందని మహిళా తల్లులు అంటున్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాదని కొత్తగా కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని తీసుకువచ్చినప్పుడే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ మహిళలని అవమానపరిచిందని అన్నారు.

# మహిళా సాధికారికతతోనే సమాజ అబివృది: జిల్లా ఎస్పి అశోక్ కుమార్



**జగిత్యాల, మర్చి 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** పోలీస్ శాఖలో మహిళా అధికారులు అందిస్తున్న సేవలు అభిందనీయం. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు. మహిళ సాధికారికతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీసు కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి,విధి నిర్వహణలో రాణించిన మహిళా పోలీస్ సిబ్బందికి ఎస్పి ఘనంగా సన్మానించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సంధర్భంగా ఎస్పి మాట్లాడుతూ. మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉందని, వారు ఏదైనా సాధించగలరని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని దేశంలో అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు వివిధ రంగాల్లో మెరుగ్గా రాణిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ సమాన హక్కులు ఉన్నాయని, మహిళా అధికారులందరూ తమ పూర్తి శక్తితో పని చేయాలని, తమ కలల సాకారం కోసం అహర్నిశలూ పాటుపడాలని సూచించారు. పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువ అని, జిల్లా పోలీసు శాఖలో పలు విభాగాల్లో మహిళ పోలీసు అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా పనిచేస్తున్నారని, పోలీసు స్టేషన్ లో రిసెప్షన్ విధులు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్, రైటర్ వంటి బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, గృహ హింస మరియు వైవాహిక వివాదాలలో బాధితులైన మహిళలకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు అనేక రకాల విధులను మహిళా పోలీసు అధికారులు నిర్వహిస్తున్నారని అభినందించారు. మహిళా అధికారులందరూ పోలీసు శాఖలో భాగమై సమాజానికి చేస్తున్న సేవను పేర్కొంటూ, మహిళలు పలు రంగాలలో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, మహిళా అధికారులందరూ ధైర్యంగా ఉండాలని, తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా మహిళా సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బీమ్ రావు,డిఎస్పి లు రఘు చంధర్, రాములు, మహిళా ఎస్.లు గీత, సుప్రియ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, %ూదీ% ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, జిల్లా పరిధిలోని వివిధ విభాగాల మహిళ కానిస్టేబుల్లు,హెూం గార్డ్స్ పాల్గొన్నారు.

# పరకాలలో అభివృద్ధి ఎక్కడ..! ప్రజా ప్రతినిధి జాడ ఎక్కడ!



**హైదరాబాద్ ప్రతినిధి, మార్చి 8, (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచిన.. పరకాల నియోజకవర్గ అభివృద్ధి లేక.. ప్రజలకు సంక్షేమ పథకాలు అందక దిక్కుతోచని స్థితిలో పరకాల నియోజకవర్గ ప్రజలు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మా జీవితాలు మార్తాయని, కొత్త వెలుగులతో మా కుటుంబాల్లో ఉద్యోగాలు వస్తాయని ఎదురుచూసిన ప్రజలకు నిరాశే ఎదురవుతోంది. పరకాల పట్టణం తో పాటు, నియోజకవర్గం అంతయు అభివృద్ధి లేకపోవడంతో.. ప్రథమ పౌరుడు అండగా ఉండి నిలవలసిన వ్యక్తి.. జాడ కనబడటం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటివరకు చేసిన అభివృద్ధి ఏమిటో శ్వేత పత్రం విడుదల చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గత ప్రభుత్వంలో అర, కోర అభివృద్ధన్న ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, ఎంతో ఆశలు పెట్టుకున్న ప్రజలకు నిరాశ, నిశ్రృవలతో కొట్టుమిట్టాడుతున్నారు. వృద్ధాప్య పింఛన్ 2000 నుండి 4000 చేస్తామని, మొదటి సంతకం పింఛన్ పైనే ఉంటుందని, రాహుల్ గాంధీ సమక్షంలోనే హామీ ఇచ్చిన ఇంతవరకు నెరవేర్చకపోవడంతో వృద్ధులు అల్లాడుతున్నారు. రైతు బంధు పూర్తిస్థాయిలో రాక, రైతులు అరగోష పడుతున్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది నర అవుతున్న ఆరు గ్యారెంటీలు అమలు చేయడం లేదని..! ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పరకాలలో అధికార పార్టీ ప్రథమ పౌరుడు ఉన్న.. పరకాల అభివృద్ధికి నోచుకోకపోవడం దురదృష్టకరమని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజల కోసం సమయం కేటాయించి, ప్రజా సంక్షేమం కోసం పాటుపడాలని ప్రజల ముక్తకంఠంతో కోరుతున్నారు.




# ఎస్సారెస్పీ కెనాల్ కాల్వలో ప్రమాదవశాత్తు మృతులను సందర్శించిన ఎమ్మెల్యే నాగరాజు





**హనుమకొండ, మార్చి 8(పిసిడబ్ల్యూ న్యూస్):** తీగరాజుపల్లి ఎస్సారెస్పీ కాలువలో పడి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు మృతి చెందిన విషయం తెలియగానే.., వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హుటా హుటిన ఘటన స్థలానికి వెళ్లి మృతి చెందిన.. మృతదేహాలను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకుని సహాయక చర్యలు చేపట్టి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హనుమకొండ, మార్చి 8(పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ పరిధి లోని కొత్తపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బొజ్జం మాధవ్ సతీమణి బొజ్జాం శ్రీదేవి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా.., ఈ విషయం తెలుసు కొని, శనివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# డబుల్ రోడ్డు పనులు బందు రోడ్డు పై వివిధ గ్రామాల ప్రజలు నిరసన

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, మార్చి 08(పీసీడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ జిల్లా: గన్నేరువరం మండలం లోని గుండ్లపల్లి నుండి పొత్తూరు వరకు జరుగుతున్న డబుల్ రోడ్డు పనులు మొదలయి చాలా రోజులవుతున్న పనులు మాత్రం నత్త నడకన సాగుతున్నాయని గునుకుల కొండాపూర్, జంగపల్లి, గుండ్లపల్లి మూడు గ్రామాల ప్రజలు రోడ్డు పైన బైఠయించి నిరసన తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుండ్లపల్లి నుండి గునుకుల కొండాపూర్ ఊరి వరకు పనులు పూర్తవగా కలవర్ట్ ల నిర్మాణం చేయాల్సి ఉంది, గునుకుల కొండాపూర్ నుండి జంగపల్లి వరకు రోడ్డు పై కంకర పోసి వదిలేసారు, కాగా రోజు స్కూల్ మరియు కాలేజ్ బస్ లలో వెళ్లే విద్యార్థులు, ఉద్యోగ,వ్యాపార రీత్యా సిటీ కి వెళ్ళేవాళ్ళు, ముదిరాజ్ లు, గౌడ్స్ తమ కుల వృత్తి నిమిత్తం, రైతులు వ్యవసాయం కొరకు నిత్యం ఈ కంకర పోసిన రోడ్డు మీద నుండి ప్రయాణం చేయాల్సి రావటంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు, కొన్ని సార్లు వాహనాల పైనుండి పడి స్వల్ప గాయాలు అయిన సందర్భాలు చాలా ఉన్నాయి. దుమ్ము, ధూళి తో కూడా చాలా ఇబ్బంది పాలవుతున్నారు. ప్రభుత్వం లో ఉన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ నాయకులు వెంటనే సదరు కాంట్రాక్టర్ తో మాట్లాడి రోడ్డు పనులు తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేసారు, లేని పక్షంలో నిరసనను తీవ్రతరం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో తాళ్లపల్లి పరశురాం, గుడెల్లి మల్లేశం, కోతి ఆంజనేయులు, చొక్కల రాజకుమార్,చొక్కల మల్లేశం న్యాలపట్ల రవి, కొంకటి గణేష్ , కొమ్మెర సుధాకర్ రెడ్డి, ముదిగంటి తిరుపతి రెడ్డి, ముదిగంటి మోహన్ రెడ్డి, వడాల గోపాల్ రెడ్డి, హనుమాన్ల రాజిరెడ్డి, చొక్కల మహేష్ , చొక్కల సంజీవ్, బత్తిని శ్రీను, గండికోట నరసయ్య, తాట్లెంక శ్రీనివాస్, బత్తిని శ్రీనివాస్, కోతి శ్రీనివాస్, తాళ్లపల్లి శివమణి, పొలం వేణు, కాల్వ సంతు, కాల్వ శ్రీశాంత్, గుర్రం ఆదర్శ్, బోయిని వంశీ, పెంట శ్రీనివాస్, కూన పరశురాం, తాట్లెంక రాములు తదితరులు పాల్గొన్నారు.

